తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
23 ఫిబ్రవరి 2025
సంపుటి : 242
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : దర్శం నారరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

ఆదివారం

23 ఫిబ్రవరి 2025

సంపుటి : 242

సంచిక : 2

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం


- శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ వద్ద భారీ ప్రమాదం
- సొరంగ పనులు చేపడుతుండగా కూలిన పై కప్పు
- ఏడుగురు కార్మికులకు తీవ్ర గాయాలు
- ఆస్పత్రికి తరలించి చికిత్స
- సీఎం రేవంత్ దిగ్భ్రాంతి...హుటాహుటిని ఉత్తమ్ చేరిక



నాగర్‌కర్నూలు,తరంగాలు

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం చోటుచేసుకుంది. నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలో శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ వద్ద ఈ భారీ ప్రమాదం చోటుచేసుకుంది. శనివారం ఉదయం 8:30 గంటల సమయంలో మూడుమీటర్ల మేర పైకప్పు కూలిపోయిన ఘటనలో ఏడుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. టన్నెల్ పనులు జరగుతున్న సమయంలో ఈ ప్రమాదం సంభవించడంతో ప్రాజెక్టు పరిసరాల్లో తీవ్ర కలకలం

-మిగతా 3 లో



## శక్తికాంత దాస్‌కు ప్రమోషన్

ప్రధాని ప్రిన్సిపల్ సెక్రటరీ-2 గా నియామకం

న్యూఢిల్లీ,తరంగాలు

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రిన్సిపల్ సెక్రటరీ-2గా నియమితులయ్యారు. ఆయన నియామకాన్ని అపాయింట్‌మెంట్స్ కమిటీ ఆఫ్ క్యాబినెట్ ఆమోదించింది. శక్తికాంత దాస్ భాద్యతలు చేపట్టినప్పటి నుంచి ఆయన నియమాకం అమల్లోకి వస్తుంది. ప్రధానమంత్రి టర్మ్ వరకు కానీ తదుపరి

-మిగతా 3 లో

## దేశవ్యాప్తంగా కులగణన చేస్తాం

విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాలి

- నూటికినూరు శాతం ఖచ్చితమైన సర్వే ఇది
- కాంగ్రెస్ శ్రేణులు దీనిని అవకాశంగా తసుకోవాలి
- కాంగ్రెస్ బిసి నేతల సమావేశంలో సీఎం రేవంత్ స్పష్టీకరణ

హైదరాబాద్,తరంగాలు

బీసీ కులగణన సర్వే చేపట్టడం ద్వారా చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కులగణన విషయంలో భవిష్యత్‌లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు.

-మిగతా 3 లో








## మిర్చి రైతుల సమస్యలపై బాబు ఫోకస్

- ప్రస్తుత మిర్చి ధరలపై ప్రధానంగా చర్చ
- కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకుంటాం
- రైతు సంఘం నేతలతో చంద్రబాబు చర్చ

అమరావతి,తరంగాలు

మిర్చి రైతుల సమస్యలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పెషల్ ఫోకస్ పెట్టారు. చంద్రబాబుతో రైతు సంఘం నేత మన్నవ సుబ్బారావు శనివారం ఏపీ సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో చర్చించిన అంశాలను మీడియాకు మన్నవ సుబ్బారావు వెల్లడించారు. రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం

-మిగతా 3 లో

## టన్నెల్ ప్రమాద ఘటనపై ప్రధాని ఆరా

- సీఎం రేవంత్ రెడ్డికి ఫోన్ చేసి తెలుసుకున్న మోడీ



హైదరాబాద్,తరంగాలు

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ఘటనపై ప్రధాని మోడీ ఆరా తీశారు.

ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను రేవంత్‌రెడ్డి.. ప్రధానికి వివరించారు.

-మిగతా 3 లో



## కులగణనతో బీసీల భవిష్యత్ అంధకారం

- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి

నిజామాబాద్,తరంగాలు

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిస్తుందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆరోపించారు . శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం

-మిగతా 3 లో

## సొరంగ ప్రమాదానికి బాధ్యత రేవంత్‌దే



- రక్షణ చర్యలు లేకుండా పనులు చేపట్టారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్
- ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమన్న హరీష్ రావు

హైదరాబాద్,తరంగాలు

ఎస్ఎల్‌బీసీ సొరంగం వద్ద జరిగిన ప్రమాదానికి పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. సుంకిశాలలో రీటైనింగ్ వాల్ కుప్పకూలిన ఘటన మరువకముందే రాష్ట్రంలో మరో దుర్ఘటన జరగడం కాంగ్రెస్ సర్కారు వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు. గుత్తేదార్లతో కుమ్మక్కై, కమీషన్ల వేటలో పర్యవేక్షణ గాలికి వదిలేయడం, నాణ్యతా ప్రమాణాల విషయంలో పూర్తిగా రాజీపడటం వల్లే ఇలాంటి ఘటనలు జరుగు తున్నాయని ఆరోపించారు. చిక్కుకుపోయిన కార్మికులను క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు

-మిగతా 3 లో



## మహిళలకు నెలనెలా... 2500 పథకం

- చర్చించేందుకు అవకాశం ఇవ్వండి
- సీఎం రేఖాగుప్తాకు మాజీ సీఎం అతిషి లేఖ


న్యూఢిల్లీ,తరంగాలు

ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాకు మాజీ ముఖ్యమంత్రి, ఆప్ నేత అతిషి లేఖ రాశారు. మహిళలకు నెలకు రూ.2500 ఇచ్చే పథకం గురించి చర్చించేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఫిబ్రవరి 23న ఆప్ శాసనసభా పక్షాన్ని కలవడానికి సమయం ఇవ్వాలని లేఖలో రేఖా గుప్తాను కోరారు.

-మిగతా 3 లో

## ఆంధ్రప్రదేశ్ గ్రూప్-2 పరీక్షలు యధాతథం

- పబ్లిక్ సర్వీస్ కమిషన్ స్పష్టీకరణ




అమరావతి,తరంగాలు

ఆంధ్రప్రదేశ్ గ్రూప్ 2 పరీక్షలు ఆదివారం 23వ తేదీ యథాతథంగా నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. ఇటీవల ఈ పరీక్షలు వాయిదా వేస్తున్నట్లు వచ్చిన వార్తలపై ఏపీపీఎస్సీ క్లారిటీ ఇచ్చింది. కమిషన్

-మిగతా 3 లో

# పాక్ జైలు నుంచి 22మంది మత్స్యకారుల విడుదల



**లాహోర్,తరంగాలు**
పాకిస్థాన్ జైలు నుంచి 22 మంది మత్స్యకారులు విడుదలయ్యారు. గతకొంతకాలంగా వీరు కరాచీ కారాగారంలో మగ్గుతున్నారు. వీరంతా అంతర్జాతీయ జలసంధిని దాటినందుకు అరెస్ట్ అయ్యారు. వారి శిక్షాకాలం పూర్తికావడంతో కరాచీలోని మాలిర్ కారాగారం నుంచి శుక్రవారం బయటకువచ్చారు. ఆ మత్స్యకారుల్ని భారత్‌కు అప్పగించే అవకాశం ఉందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ క్రమంలో భారత జాలర్లకు ఈది ఫౌండేషన్ సహాయసహకారాలు అందించింది. వారు కరాచీ నుంచి లాహోర్‌కు వెళ్లడానికి కావాల్సిన రవాణా సౌకర్యాలు ఏర్పాటుచేసింది. అక్కడి నుంచి వారు భారత్‌కు రానున్నారు. ఆ సంస్థ మత్స్యకారులకు ప్రయాణఖర్చులు, కొన్ని బహుమతులు, నగదు అందించింది. ఈ సందర్భంగా భారత్–పాక్ ప్రభుత్వాలకు ఈది ఫౌండేషన్ ఛైర్మన్ ÷జైల్ ఈది ఒక అభ్యర్థన చేశారు. ఎలాంటి దురుద్దేశం లేకుండా పొరపాటున అంతర్జాతీయ జలాల సరిహద్దులు దాటుతున్న వారిపై దయతో వ్యవహరించాలని అభ్యర్థించారు. వాఘా సరిహద్దు ద్వారా పాక్ అధికారులు ఈ జాలర్లను భారత్‌కు అప్పగిస్తారు. అన్ని పక్రియలు పూర్తిచేసిన తర్వాత మన అధికారులు వారిని స్వస్థలాలకు పంపేందుకు ఏర్పాట్లుచేస్తారు. మత్స్యకారులు సరిహద్దులను సరిగా గుర్తించక పోవడంతో ఇరువైపులా ఈ అరెస్టులు జరుగుతున్నాయి. ఇదిలాఉంటే.. జనవరి 1న ఇరుదేశాల ఖైదీల జాబితా మార్పిడి జరిగింది. పాకిస్థాన్‌లో 266 మంది భారత ఖైదీలు ఉన్నారు. భారత జైళ్లలో మొత్తం 462 మంది పాకిస్థానీయులు ఉన్నట్లు మన దేశ జాబితా పేర్కొంది. ఈ సందర్భంగా ఇరు దేశాలు ఈ విషయంలో కొన్ని నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది.

## కుంభమేళాకు కొనసాగుతున్న తాకిడి

**60కోట్ల మంది వచ్చారని వెల్లడించిన యోగి**



**లక్నో,తరంగాలు**
ప్రయాగ్‌రాజ్‌లో కొనసాగుతోన్న కుంభమేళాకు పెద్దఎత్తున భక్తులు పోటెత్తుతున్నారు. కుంభమేళా తుదిదశకు చేరుకోవడంతో రోజురోజుకు భక్తుల రాక పెరుగుతోంది. పవిత్ర త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేసేందకు భారీగా తరలి వస్తున్నారు. ఈ క్రమంలో అయోధ్య, వారణాసిలను సందర్శించుకునేందుకు వెళ్లడంతో అక్కడా భక్తజనసందోహంగా మారింది. ఈ క్రమంలో జనవరి 13 నుంచి ఫిబ్రవరి 22 మధ్య 60 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించారని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ వెల్లడించారు. మహాకుంభ్ శక్తిని యావత్ ప్రపంచం కీర్తిస్తోందని ఆయన పేర్కొన్నారు. మన రాష్ట్ర సామర్థ్యం, అభివృద్ధిపై నమ్మకం లేనివారు కుంభమేళాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మహాశివరాత్రి లోపు 60 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరిస్తారని ముందు అనుకు న్నామని.. కానీ దానికి ముందే అంచనాలకు మించి ప్రజలు హాజరయ్యారని అన్నారు. ప్రతీ 12 ఏళ్లకు ఓసారి నిర్వహించే ఈ మహా కుంభమేళా జనవరి 13న మొదలుకాగా.. ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. మొత్తం 40 నుంచి 45 కోట్ల మంది రావచ్చని తొలుత అంచనా వేశారు. కానీ, ప్రపంచం నలుమూలల నుంచి నిత్యం సరాసరి కోటిన్నర మంది వరకు వస్తున్నారు. జనవరి 29న మౌని అమావాస్య రోజే దాదాపు 8 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్‌కు వచ్చినట్లు యూపీ ప్రభుత్వం పేర్కొంది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం మరో నాలుగు రోజుల్లో ముగియనుండడంతో భక్తులు భారీగా తరలివస్తున్నారు. అలాగే యూపి ప్రభుత్వం ఎప్పటికప్పుడు భద్రతా చర్యలు తీసుకుంటోంది.

## నల్గొండలో బర్డ్‌ఫ్లూ..

**–7 వేల కోళ్లు పాతిపెట్టిన వైనం..**




**నల్లగొండ,తరంగాలు**
నల్గొండ జిల్లా కేతపల్లి మండలం చెరుకుపల్లి గ్రామంలోని ఓ పౌల్ట్రీ ఫారంలో భారీ సంఖ్యలో కోళ్లు చనిపోవడంతో బర్డ్ ఫ్లూ భయాందోళనకు గురిచేసింది. గ్రామంలోని రైతులు తాము నష్టపోయిన విషయాన్ని తెలియజేస్తూ, ప్రభుత్వ సహాయం కోరుతున్నారు. చెరుకుపల్లి గ్రామంలోని పౌల్ట్రీ ఫారంలో గత కొన్ని రోజులుగా కోళ్లు అనారోగ్యానికి గురవుతుండగా, ఈ సమస్య మరింత తీవ్రమై సుమారు 7,000 కోళ్లు ఆకస్మికంగా మరణించాయి. ఈ ఘటనతో గ్రామస్తుల మధ్య భయాందోళనలు వ్యక్తమయ్యాయి. బర్డ్ ఫ్లూ సోకినట్టుగా అనుమానం వ్యక్తమవుతున్న నేపథ్యంలో, రైతులు తక్షణమే స్పందించి, చనిపోయిన కోళ్లను జేసీబీ సహాయంతో పూడ్చిపెట్టారు. కోళ్లు అనారోగ్యానికి గురవుతున్న విషయాన్ని గమనించిన వెంటనే రైతులు హైదరాబాద్ నుంచి నిపుణులైన వెటర్నరీ డాక్టర్లను రప్పించారు. అయితే, పలు మార్లు వైద్యం అందించినప్పటికీ ఎటువంటి ఫలితం కనిపించలేదు. రైతులు తమ కోళ్లను రక్షించేందుకు అన్ని విధాలుగా ప్రయత్నించినప్పటికీ, అనారోగ్యం మరింత తీవ్రమై కోళ్ల మరణాన్ని తలపెట్టింది.

# బెంగళూరులో దారుణ ఘటన


**–మాటలు కలిపి మహిళపై నలుగురు అత్యాచారం**
**–ఫిర్యాదుతో నలుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు**



**బెంగళూరు,తరంగాలు**
బెంగళూరులో దారుణ ఘటన చోటుచేసుకుంది. కోరమంగళ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ హోటల్‌లో 33 ఏళ్ల మహిళపై నలుగురు యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. గురువారం జ్యోతి నివాస్ కాలేజీ జంక్షన్ వద్ద తాను వేచి ఉండగా.. దాదాపు 20 ఏళ్ల వయసు ఉన్న నలుగురు యువకులు వచ్చి తనతో మాటలు కలిపారని.. ఆ తర్వాత స్నేహంగా మెలిగి డిన్నర్‌కు ఆహ్వానించినట్లు బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు వెల్లడించారు. డిన్నర్ పూర్తయ్యాక ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించి.. ఓ ప్రైవేటు హోటల్ టెర్రాస్‌పైకి తీసుకెళ్లి సామూహిక అత్యాచారానికి ఒడిగట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయం గురించి ఎవరికీ చెప్పొద్దని ఆమెను బెదిరించి.. శుక్రవారం ఉదయం 6గంటలకు విడిచిపెట్టారని పేర్కొన్నారు. ఉదయం ఇంటికి చేరుకున్నాక జరిగిన దారుణం గురించి భర్తకు వివరించగా.. పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు. బాధిత కుటుంబం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై డిప్యూటీ కమిషనర్ సారా ఫాతిమా మాట్లాడుతూ.. శుక్రవారం ఉదయం 7.30 –8గంటల సమయంలో ఈ ఘటనపై తమకు సమాచారం అందిందన్నారు. ఈ దారుణానికి ఒడిగట్టిన నలుగురు నిందితులను అరెస్టు చేసి.. బాధితురాలికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం బాగానే ఉన్నట్లు తెలిపారు. అయితే, ఆ యువకులతో ఆమె ఎందుకు వెళ్లారనే విషయాన్ని తెలుసుకొనేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. దిల్లీకి చెందిన ఈ మహిళ తన భర్తతో బెంగళూరులో స్థిరపడ్డారని, ఆమె క్యాటరింగ్ సర్వీసెస్‌లో పనిచేస్తుందని పోలీసులు వివరించారు. నిందితులు తమ స్నేహితుడిని కలిసేందుకు అక్కడికి వెళ్లినట్లుగా ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. అయితే, ఈ నలుగురికీ ఒకరితో మరొకరికి పరిచయం ఉందా? అనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. నిందితుల్లో ముగ్గురు పశ్చిమ బెంగాల్‌కు చెందినవారు కాగా.. ఒకరు ఉత్తరాఖండ్‌కు చెందినవారిగా గుర్తించారు. వీరంతా వివిధ హోటళ్లలో చెఫ్‌లు, వెయిటర్లు, హెల్పర్లుగా పనిచేస్తున్నారని పోలీసులు తెలిపారు.

# ఒక్కరోజే 1.29 కోట్ల మంది భక్తులు స్నానాలు

**–ఇప్పటివరకు మొత్తం 60.2 కోట్లకు పైగా భక్తులు రాక**
**–శివరాత్రికి భారీగా ఏర్పాట్లు చేసిన యూపి ప్రభుత్వం**



**ప్రయాగ్‌రాజ్,తరంగాలు**
ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాకు దేశంతోపాటు ప్రపంచం నలుమూలల నుంచి కోట్లాది మంది భక్తులు తరలివస్తున్నారు. ఈ క్రమంలోనే మరో అరుదైన రికార్డుకు చేరువైంది. శనివారం ఫిబ్రవరి 22న సాయంత్రం 6 గంటల వరకు 1.29 కోట్ల మంది భక్తులు స్నానాలు ఆచరించారు. దీంతో ఇప్పటివరకు మొత్తం 60.2 కోట్లకు పైగా భక్తులు సంగమంలో పుణ్య స్నానాలు చేసినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. అంతేకాదు ఫిబ్రవరి 26 నాటికి ఈ భక్తుల సంఖ్య 65 కోట్లకు పైగా చేరుకుంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎందుకంటే చివరి రోజుకు మరో నాలుగు రోజుల సమయం ఉంది. ఈ క్రమంలో ముఖ్యంగా శివరాత్రి చివరి పవిత్ర స్నానోత్సవం కోసం భారీగా భక్తులు వచ్చే అవకాశం ఉంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా శనివారం సంగంమంలో పవిత్ర స్నానం చేశారు. ఈ సందర్భంగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఉప ముఖ్యమంత్రి బ్రిజేష్ పాఠక్, మంత్రులు స్వతంత్ర దేవ్ సింగ్, నంద్ గోపాల్ గుప్తా కూడా ఆయనతో పాటు పాల్గొన్నారు. ఈ నాయకులందరూ కలిసి సంగమంలో స్నానం ఆచరించారు. ఆ తర్వాత నడ్డా తన కుటుంబంతో కలిసి సూర్య భగవానుడికి ప్రార్థనలు చేసి, గంగా తల్లికి చీర, కొబ్బరికాయ, పూలు భక్తితో సమర్పించారు. ఈ సందర్భంగా నడ్డా ఇద్దరు పిల్లలు కూడా సంగమంలో స్నానం చేసేందుకు ఆయనతో కలిసి వచ్చారు. మహా కుంభమేళాలో ఇప్పటివరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధంఖర్, ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ, ఎంపీ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ పుణ్య స్నానం చేశారు. దీంతోపాటు ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి, హర్యానా సీఎం నయాబ్ సింగ్ సైనీ, మణిపూర్ సీఎం ఎన్ బిరేన్ సింగ్, సీఎం యోగి, ఆయన మొత్తం మంత్రివర్గం, అఖిలేష్ యాదవ్, రవి కిషన్, కవి కుమార్ విశ్వాస్ కూడా పవిత్ర స్నానం చేశారు. మరోవైపు 73 దేశాల ప్రతినిధులు, భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యాల్ వాంగ్‌చుక్ సహా అనేక మంది ఇతర ప్రముఖులు కూడా ఈ సంగమంలో స్నానం చేశారు. మహా కుంభమేళా చివరి తేదీ ఫిబ్రవరి 26కి ఇంకా కొన్ని రోజులే ఉంది. దీనికి తోడు ఆరోజు మహా శివరాత్రి పండుగ వస్తున్న నేపథ్యంలో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమృత స్నానం చేయనున్నారు. ఇది 144 సంవత్సరాల తర్వాత వస్తున్న అద్భుతమైన యాదృచ్ఛికమని పండితులు చెబుతున్నారు. ఆ క్రమంలో శివుని ఆరాధనలో సంగమంలో స్నానం చేయడం ద్వారా భక్తులకు ఎంతో పుణ్యం లభిస్తుందని పండితులు అంటున్నారు. మహాశివరాత్రి రోజున భక్తులు ప్రత్యేకంగా శివలింగానికి అభిషేకం చేసి రాత్రంతా జాగరణ చేస్తారు. మహాశివరాత్రి రోజు ఉపవాసం కూడా ఉంటారు. ఈ కారణంగా ప్రయాగ్‌రాజ్‌లో జనసమూహం మరింత పెరిగే అవకాశం ఉంది. అందుకే దీని కోసం ప్రభుత్వం కొత్త ఎ÷–లాన్స్ అమలు చేసేందుకు సిద్ధమైంది.

## బిసి రిజర్వేషన్ల ప్రక్రియ మొదలైంది

**మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన**



**హైదరాబాద్,తరంగాలు**
తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల చట్టబద్ధతపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, బీసీలకు 42? రిజర్వేషన్ కల్పించే పక్రియ ఇప్పటికే ప్రారంభమైందని స్పష్టం చేశారు. ఈ రిజర్వేషన్లను చట్టబద్ధం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. వచ్చే మార్చి మొదటి వారంలో అసెంబ్లీలో దీనికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టి, చట్టాన్ని అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని ఢిల్లీకి వెళ్లి బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేలో 96.9? మంది పాల్గొన్నారని, కేవలం 3.1? మంది మాత్రమే అందులో పాల్గొనలేదని వివరించారు. ఈ క్రమంలో, రెండో విడత కులగణన సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ హక్కులను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

## కుషాయిగూడలో దారుణఘటన

**–తండ్రిని కత్తితో పొడిచి చంపిన తనయుడు**




**హైదరాబాద్,తరంగాలు**
కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టపగలు నడిరోడ్డుపై దారుణం చోటు చేసుకుంది. కన్న కొడుకే తండ్రిని కత్తితో పొడిచి దారుణంగా హతమార్చాడు. పోలీసుల కథనం ప్రకారం..సికింద్రాబాద్ లాలాపేటకు చెందిన ఆరెల్లి మొగిలి(45) ని అతని కుమారుడు సాయి కుమార్ (25) హత్యచేశాడు. ఇద్దరూ ప్యాకర్స్ అండ్ మూవర్స్‌లో పనిచేస్తున్నారు. మొగిలి నిత్యం మద్యం తాగి ఇంట్లో గొడవ చేస్తుండటంతో సాయికుమార్ విసిగిపోయాడు. శనివారం మధ్యాహ్నం లాలాపేట నుంచి మొగిలి బస్సులో బయలుదేరగా.. అతని కుమారుడు ద్విచక్రవాహనంపై అనుసరించాడు. ఈసీఐఎల్ బస్ టెర్మినల్ వద్ద బస్సు దిగిన తండ్రిని.. తన వెంట తెచ్చుకున్న చాకుతో విచక్షణారహితగా పలుమార్లు పొడిచాడు. తీవ్రంగా గాయపడిన మొగిలిని స్థానికులు సమీపంలో ఉన్న శ్రీకర ఆసుపత్రికి తరలించగా చికత్స పొందుతూ మృతి చెందాడు. కత్తితో దాడి చేస్తున్న దృశ్యాలు సమీపంలోని సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాల కారణంగానే తండ్రిపై సాయికుమార్ దాడి చేసినట్టు పోలీసులు తెలిపారు

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం

(మొదటి తరువాయి)

రేగింది. ఎడమవైపు సొరంగ పనులు జరుగుతుండగా, 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో మూడు మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం చోటు చేసుకుంది. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ఇటీవల ప్రభుత్వం పనులను తిరిగి ప్రారంభించింది. ఇందులో భాగంగా నాలుగు రోజుల క్రితం పనులు ప్రారంభమయ్యాయి. ఈ ఉదయం ఆ పనుల్లో ప్రమాదం చోటుచేసుకుంది. టన్నెల్ పైభాగంలో మూడు మీటర్ల మేర పడిపోయింది. నాగర్‌కర్నూల్ జిల్లాలోని దోమలపెంట సమీపంలో పనులు జరుగుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. అధికారులు ఘటనాస్థలికి వెళ్లి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఈ ఘటనలో ముగ్గురు కార్మికులకు తీవ్ర గాయాలైనట్లు సమాచారం. వీరిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. శ్రీశైలం ప్రాజెక్టు వెనుక జలాల నుంచి టన్నెల్ ద్వారా వెనుకబడిన నల్గొండ జిల్లాకు సాగు, తాగు నీరందించేందుకు ఈ ప్రాజెక్టు రూపకల్పన చేశారు. ఇందులో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలో సొరంగ మార్గం నిర్మిస్తున్నారు. ఆ పనుల్లో మొదటి షిఫ్ట్‌లో సుమారు 50 మంది కార్మికులు సొరంగంలోకి వెళ్లారు. ఉదయం 8.30 గంటల సమయంలో కార్మికులు పని చేస్తుండగా.. ఆకస్మాతుగా పైకప్పు కూలి మట్టిపెల్లలు విరిగి పడ్డాయి. దీంతో కార్మికులు భయాందోళనకు గురయ్యారు. వారిలో 42 మంది బయటకి రాగా.. 8 మంది కార్మికులు లోపల చిక్కుకున్నట్లు సమాచారం. ఘటనాస్థలి వద్ద నీటిపారుదల శాఖ అధికారులు, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. టన్నెల్‌లో పైకప్పు కూలి కార్మికులు గాయడిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్, ఎస్పీ, అగ్నిమాపక శాఖ, హైడ్రా, నీటిపారుదల శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. విషయం తెలుసుకున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెంటనే ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ఘటనాస్థలికి చేరుకున్నారు. సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు. ఉత్తమ్ వెంట నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్, అధికారులు ఉన్నారు. ఈ ప్రమాదంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదం ఎలా జరిగిందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. లోపల చిక్కుకున్న వారిని క్షేమంగా తీసుకురావాలని.. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. గమనించదగిన విషయం ఏమిటంటే, ఈ టన్నెల్‌లో నాలుగు రోజుల క్రితమే ఎడమవైపు పనులు ప్రారంభమయ్యాయి. అయితే, ఎంతో త్వరగా ఈ ప్రమాదం జరగడం అనేక అనుమానాలకు తావిస్తోంది. టన్నల్ బోర్ మెషిన్‌తో డ్రిల్లింగ్ జరుగుతుండగా, కార్మికులు ప్రమాదానికి గురయ్యారు. ప్రమాదం జరిగిన క్షణాల్లో టన్నెల్ లోపల పనిచేస్తున్న కార్మికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. భారీ శబ్దం రావడంతో సమీపంలోని కార్మికులు అప్రమత్తమై లోపలికి పరుగెత్తారు. అప్పటికే పైకప్పు కూలిపోవడంతో ఏడుగురు తీవ్ర గాయాల పాలయ్యారు. ప్రభుత్వం టన్నెల్ నిర్మాణ పనులను వేగంగా పూర్తిచేయాలనే లక్ష్యంతో ఇంజినీర్లపై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చినట్లు సమాచారం. సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో ఏడాదిలోపు పనులు ముగియాలన్న లక్ష్యంతో ఇరిగేషన్ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారు. అయితే, ఇలాంటి తక్షణ ప్రాజెక్టలలో పనుల నాణ్యతను విస్మరించడం ప్రమాదాలకు దారితీసే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే ఇరిగేషన్ అధికారులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. ప్రమాదానికి అసలు కారణం ఏమిటన్న దానిపై వారు సమగ్ర విచారణ చేపట్టారు. పనుల్లో ఎక్కడ తప్పుదొర్లిందో అంచనా వేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులపై ఒత్తిడి పెరుగుతోంది. ఈ ప్రమాదం తర్వాత టన్నెల్ వద్ద పనిచేస్తున్న కార్మికుల్లో భయం నెలకొంది. బాధిత కార్మికుల కుటుంబ సభ్యులు కూడా భద్రతా చర్యల పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ప్రభుత్వం, ఇరిగేషన్ శాఖ అధికారుల నుండి మరిన్ని వివరాలు రావాల్సి ఉంది. ఈ ప్రమాదానికి నిజమైన కారణం ఏంటనే దానిపై త్వరలో స్పష్టత రానుంది.

# దేశవ్యాప్తంగా కులగనగా చేస్తాం

(మొదటి తరువాయి)

రాహుల్ గాంధీ మనకు ఇచ్చిన అవకాశం ఇదని, దీనిని ప్రజల్లోకి తీసుకుని వెళ్లి విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాలన్నారు. కేవలం అంతా సీఎం రేవంత్ చూసుకుంటారని అనుకుంటే కుదరదని అన్నారు. ప్రతి ఒక్కరూ కులాల వారీగా మీటింగ్‌లు పెట్టి ప్రజలకు వివరించాలన్నారు. దాదాపు 25 రోజుల పాటు తెలంగాణలో పాదయాత్ర చేశారని.. ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొని సోనియాగాంధీ తెలంగాణను ఇచ్చారన్నారు. రాహుల్ గాంధీ మాట ఇచ్చిన తర్వాతే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారని సీఎం అన్నారు. రాహుల్ గాంధీ ఆశయం మేరకే సమగ్రమైన కులగణన చేపట్టామన్నారు. ఈ మేరకు బీసీ కులగణన సర్వేపై అనుమానాల నివృత్తిపై ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. బిసి సంగాల నేతలతో ఆయన మాట్లాడారు. విపక్షాల తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని భాగస్వామ్యం చేస్తూ పూర్తి పారదర్శకంగా సర్వే చేపట్టాం. అధికారిక కార్యచరణకు అధికార బృందాన్ని వేశాం. బిహార్, కర్ణాటక సహా వివిధ రాష్ట్రాల్లోఅధ్యయనం చేశాం. కులగణనలో మూడు రోజుల పాటు ఇళ్ల వివరాలు సేకరించాం. ఇందుకోసం ప్రభుత్వంలోని 15 శాఖలకు చెందిన అధికారులను నియమించాం. మొత్తం 8 పేజీలతో ఇంటి యజమాని ఇచ్చిన సమాచారాన్ని సేకరించాం. 36 వేల మంది డేటా ఆపరేటర్లను అదనంగా నియమించాం. ఎన్‌రోలర్‌గా సమాచారం సేకరించిన వారే డేటా ఎంట్రీ చేశారు. దాదాపు కోటి 12 లక్షలకుపైగా కుటుంబాలు కులగణన సర్వేలో పాల్గొన్నాయని వివరించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కులగణన ప్రయత్నమే చేయలేదు. న్యాయపరంగా, చట్టపరంగా నిబంధనలకు లోబడి చేశాం. 96.9 శాతం జరిగింది... 3.1 శాతం సర్వే రాలేదు. ఇంత పారదర్శకంగా కులగణన చేపడుతున్నా కొంత మంది నాయకులు ఇంకా చేయించుకోలేదు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో 4 విభాగాలుగా జనాభా శాతాన్ని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సర్వేలో 5 కేటగిరీలున్నాయి. ముస్లింలలో ఓబీసీలను నాడు కేసీఆర్ ప్రభుత్వం విడిగా చెప్పలేదన్నారు. గుజరాత్‌లో కూడా ఓబీసీ ముస్లింలు ఉన్నారని ప్రధాని చెప్పారు. బీసీల లెక్క తేలితే మాకేంటి.. అని ఆ వర్గం అడుగుతారని భాజపా, భారాస భయపడుతోంది. దేశవ్యాప్తంగా కులగణన చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడుతుంది. రాహుల్ గాంధీ ప్రధాని అయితే.. అన్ని రాష్ట్రాల్లో కులగణన జరిగితీరుతుంది. కులగణనను కాపాడుకోకపోతే.. బీసీలే నష్టపోతారు. ఇంత పకడ్బందీగా సర్వే చేసిన రాష్ట్రం ఇకపై కూడా మరొకటి ఉండదని సీఎం అన్నారు. నివేదిక ఆధారంగా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలో సూచనలు ఇవ్వాలని బీసీ సంఘాల నేతలను కోరారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ కార్యాచరణపై సూచనలివ్వాలని కోరారు. బీసీ జనాభా ప్రకారం వారికి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. కేసీఆర్ ,కేటీఆర్, హరీశ్ రావు జనాభా లెక్కల్లోనే లేరన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఇన్ని అవకాశాలు ఇచ్చిన.. వాళ్లు కులగణన సర్వేలో పాల్గొనలేదన్నారు. కులగణన సర్వే లెక్క తప్పైతే ఎట్ల తప్పో వచ్చి చూపించాలన్నారు. ప్రతిపక్షాలు మొండిగా..తొండిగా వాదిస్తున్నారని సిఎం రేవంత్ విమర్శించారు. కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వే తప్పుల తడక అని అందుకు సర్వే వివరాలు బయటపెట్టలేదన్నారు. కేసీఆర్ చెప్పిన లెక్కల ప్రకారం బీసీలు తగ్గారు..ఓసీలు పెరిగారని చెప్పారు. కాకి లెక్కలు చెప్పి జనాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు రేవంత్. కులగణన సర్వే తెలంగాణ దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్ నిలుస్తోందన్నారు . దేశమంతా కులగణన చేయాల్సి వస్తుందని బీజేపీ భయపడుతోందన్నారు. కులగణన నూటికి నూరు శాతం పక్కా అని సీఎం రేవంత్ అన్నారు.కులగణన చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. బీసీ సంఘాలతో భేటీ అయిన రేవంత్ రెడ్డి.. కులగణనలో తెలంగాణ దేశంలోనే రోల్ మోడల్ గా నిలువబోతుందన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దన్నారు. సర్వే తప్పు అయితే..ఎట్ల తప్పో చూపించాలని బీజేపీ,బీఆర్ఎస్ కు సవాల్ విసిరారు. కుట్రలో భాగంగానే బీజేపీ,బీఆర్ఎస్ కులగణన సర్వేపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. కులగణన లెక్కలు తప్పు కాదని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కులాల వారీగా సమావేశాలు నిర్వహించి కులగణన లెక్క పక్కా అని మార్చి 10 లోగా తీర్మానం చేయాలని సూచించారు. ఇకపోతే బీసీ నేతల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఫైరయ్యారు.

## ఆంధ్రప్రదేశ్ గ్రూప్-2 పరీక్షలు యధాతథం

(మొదటి తరువాయి)

తెలిపిన ప్రకారం, ఎమ్మెల్సీ కోడ్ అమలులో ఉన్నందున గ్రాడ్యుయేట్ అభ్యర్థులకు ప్రయోజనం కల్పించే నిర్ణయాలను తీసుకోవడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని కమిషన్ సూచించింది. గ్రూప్ 2 పరీక్షలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. పరీక్షా కేంద్రాలు, సమయాలు, ఇతర వివరాలను అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లలో చూసుకోవాలని కమిషన్ తెలిపింది. ఏపీపీఎస్సీ తెలిపిన ప్రకారం ఎమ్మెల్సీ కోడ్ అమలులో ఉన్నందున, ఈ సమయంలో గ్రాడ్యుయేట్ అభ్యర్థులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడం కష్టమని కమిషన్ పేర్కొంది. ఈ కోడ్ ప్రకారం ఎన్నికల సమయంలో ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు, పరీక్షలు వాయిదా వేయడం వంటి చర్యలు తీసుకోవడం నిషిద్ధం. అందువల్ల గ్రూప్ 2 పరీక్షలను వాయిదా వేయడం సాధ్యం కాదని కమిషన్ స్పష్టం చేసింది. ఈ ప్రకటనపై గ్రూప్ 2 అభ్యర్థులు వివిధ రకాలుగా స్పందిస్తున్నారు. ఈ ఎగ్జామ్ కోసం ప్రిపేర్ అయిన అభ్యర్థులు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తుండగా, సరిగా ప్రిపేర్ కానీ వారు మాత్రం నిరాశపడుతున్నారు. గ్రూప్ 2 పరీక్షలు ఏపీ వ్యాప్తంగా వివిధ కేంద్రాల్లో నిర్వహించబడనున్నాయి. అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లలో ఉన్న సమాచారం ఆధారంగా తమ పరీక్షా కేంద్రాలను చేరుకోవాల్సి ఉంటుంది. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సమయానికి చేరుకోవాలని, అవసరమైన పత్రాలను కూడా తీసుకురావాలని కమిషన్ ఈ సందర్భంగా సూచించింది. ఏపీపీఎస్సీ అభ్యర్థుల పరీక్షకు సంబంధించిన సమాచారాన్ని తమ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. అభ్యర్థులకు ఎలాంటి సందేహాలైనా ఉంటే, వారు కమిషన్ అధికారిక నంబర్ లేదా ఇమెయిల్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపింది. ఈ నేపథ్యంలో రేపు జరిగే గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షల కోసం అభ్యర్థులు తమ సన్నాహాలను పూర్తి చేసుకోవాలని కమిషన్ సూచనలు జారీ చేసింది. పరీక్షకు హాజరయ్యే సమయంలో నిబంధనలను పాటించాలని సూచించింది.

## సొరంగ ప్రమాదానికి బాధ్యత రేవంత్‌దే

(మొదటి తరువాయి)

చేపట్టాలన్నారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల మేరకు పనులు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఒక బ్యారేజీలో కేవలం పిల్లర్ కుంగితే నానా హంగామా చేసిన కాంగ్రెస్ నేతలు.. వారి హయాంలో జరుగుతున్న వరుస వైఫల్యాలపై ఏమంటారని ప్రశ్నించారు. సుంకిశాల ప్రమాదంలో గుత్తేదారును కాపాడేందుకు వాస్తవాలు దాచి పెట్టిన ప్రభుత్వం.. కనీసం ఎస్ఎల్‌బీసీ ఘటనలో పారదర్శకంగా దర్యాప్తు జరిపి ప్రమాదానికి గల కారణాలను బయటపెట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో చేపడుతున్న ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలిపోవడం కాంగ్రెస్ సర్కార్ అసమర్థతకు, చేతగాని తనానికి నిదర్శనం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. చేయక చేయక ఒక ప్రాజెక్టు పనులు మొదలుపెట్టి ఆరంభంలోనే అంతం చేసిన ఘనత కాంగ్రెస్ పాలకులదే అని విమర్శించారు. మొన్న సుంకిశాలలో రీటైనింగ్ వాల్ కూలిన ఘటన, నేడు ఎస్ఎల్‌బీసీ సొరంగం కుప్ప కూలడం కాంగ్రెస్ కమిషన్ సర్కారు వైఫల్యానికి నిదర్శనం అని హరీశ్‌రావు విమర్శించారు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే. గత నాలుగు రోజులుగా కొద్దికొద్దిగా మట్టి కూలుతున్నదనీ గుర్తించినప్పటికి ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం రేవంత్ సర్కార్ నిర్లక్ష్యమేనని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో ఏడుగురు కార్మికులు తీవ్రంగా గాయపడగా, మరికొంత మంది కార్మికులు లోపల ఉన్నట్లు తెలుస్తుంది. వారిని క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలి. ఈ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి వారి ప్రాణాలు కాపాడాలి. డీ వాటరింగ్ చేసి, వెంటనే విద్యుత్ పునరుద్ధరించి, శిథిలాలను తొలగించి కార్మికులను వెంటనే బయటకు తీసుకురావాలి. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ వెంటనే ఈ ఘటనపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు

## శక్తికాంత దాస్‌కు ప్రమోషన్

(మొదటి తరువాయి)

ఉత్తర్వులు వెలువడేంత వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగుతారని ప్రభుత్వ ప్రకటన పేర్కొంది. పీకే మిశ్రా 2019 సెప్టెబర్ 11 నుంచి ప్రధానమంత్రికి పర్సనల్ సెక్రటరీగా ఉన్నారు. ఆరేళ్ల పాటు ఆర్బీఐ గవర్నర్‌గా పనిచేసిన శక్తికాంత దాస్ గత ఏడాది డిసెంబర్‌లో పదవీ విరమణ చేశారు. దీంతో ఆర్బీఐ 26వ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా బాధ్యతలు స్వీకరించారు. 67 ఏళ్ల శక్తికాంత దాస్ 2018లో ఊర్జిత్ పటేల్ అకస్మాత్ముగా రాజీనామా చేయడంలో ఆర్బీఐ గవర్నర్ గవర్నర్ బాధ్యతలు చేపట్టారు. 1980 తమిళనాడు ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన దాస్ ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్ కాలేజీలో మాస్టర్ డిగ్రీ చేశారు. బర్మింగ్‌హామ్ యూనివర్శిటీలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశారు. 2016 నవంబర్‌లో పెద్దనోట్లను రద్దు చేసినప్పుడు ఆర్థిక వ్యవహారాల కార్యదర్శిగా శక్తికాంతదాస్ ఉన్నారు. 2017 జూలై 1 నుంచి పలు ప్రత్యక్ష పన్నులు జీఎస్‌టీలో విలీనం చేయడంలో ఆయన కీలకంగా వ్యవహరించారు. 2021లో ఆర్బీఐ గవర్నర్‌గా ఆయన పదవికాలం ముగియాల్సి ఉండగా మరో మూడేళ్లు పదవీకాలాన్ని పొడిగించారు.

## మిర్చి రైతుల సమస్యలపై బాబు ఫోకస్

(మొదటి తరువాయి)

కట్టుబడి ఉందని రైతు సంఘం నేత మన్నవ సుబ్బారావు తెలిపారు. సీఎం చంద్రబాబు రైతులకు సంబంధించి కొన్ని సూచనలు చేశారని అన్నారు. ఎకరాకు రూ.3 లక్షలు అవుతుందంటే సీఎం ఆశ్చర్యం వ్యక్తం చేశారని తెలిపారు. మిర్చి పంటలకు టెక్నాలజీ. వాడమని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. ఎలక్ట్రానిక్ కాటా ఉపయోగించమని సీఎం చెప్పారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి కొంత ఆర్థిక సహాయం అందుతుందని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకుంటాయని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. జగన్ వచ్చినపుడు నిజమైన రైతులు ఆందోళన చేయలేదని చెప్పారు. కిరాయి మూకలు వచ్చి ఆందోళన చేశారని మన్నవ సుబ్బారావు పేర్కొన్నారు. అంతకుముందు మిర్చి రైతులు, యార్డు ట్రేడర్లతో సీఎం చంద్రబాబు సమావేశం నిర్వహించారు. మిర్చి రైతుల సమస్యలు, ప్రస్తుత మిర్చి ధరలపై ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశానికి వ్యవసాయ శాఖ, సహచర మార్కెంటింగ్ శాఖ, పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గురుతు రాజశేఖర్, వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీ రావు, వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్ విజయ సునీత, వ్యవసాయశాఖకు సంబంధించి అధికారులు, ట్రేడర్లు సమావేశానికి హాజరయ్యారు. ముఖ్యంగా మిర్చి ధర గత కొంతకాలంగా తగ్గుతూ వస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ వెళ్లి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రితో భేటీ అయి రాష్ట్రంలో మిర్చి రైతుల సమస్యలపై వివరించడం, దానిపై కేంద్రం వెంటనే స్పందించి రాష్ట్రంలో చిల్లి ధర పరిస్థితిపై స్పందించి.. కేంద్రం నుంచి సహాయం అందిస్తామని చెప్పడంతో ఈరోజు గుంటూరు మిర్చి యార్డు ట్రేడర్లు, మిర్చి కొనుగోలు చేసే వర్తకులతో సీఎం కీలక సమావేశం నిర్వహించారు.

## కులగణనతో బీసీల భవిష్యత్ అంధకారం

(మొదటి తరువాయి)

చేపట్టిన కులగణన వల్ల రానున్న కాలంలో బీసీల భవిష్యత్ అంధకారంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కులగణనపై తమతో చర్చకు వస్తామని కాంగ్రెస్ చెప్పడం హాస్యస్పదంగా ఉందని పేర్కొన్నారు. తాము చర్చలకు సిద్ధంగానే ఉన్నామని, దానికి ముందు వారు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చిన అనంతరం తమతో చర్చలకు రావాలని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. అధికారంలోకి రాక ముందు వంద రోజుల్లో వాగ్దానాలు పూరి చేస్తామని మాటిచ్చిన కాంగ్రెస్, 400 రోజులు గడుస్తున్న వారిచ్చిన వాగ్దానాలు అమలుకు నోచుకోలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కంటున్న కలలు నీరుగారి పోతున్నాయని, దేశంలో జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వచ్చింది గాడిద గుడ్డేనని విమర్శించారు. అందుకు ఢిల్లీ ఎన్నికలే నిదర్శనమని కేంద్రమంత్రి అన్నారు. రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని, బీసీలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని వెల్లడించారు.ఈ సమావేశంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ ఫ్లలె గంగారెడ్డి, ఎంపీ అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు

## టన్నెల్ ప్రమాద ఘటనపై ప్రధాని ఆరా

(మొదటి తరువాయి)

సొరంగంలో ఎనిమిది మంది చిక్కుకున్నారని, వారిని కాపాడేందుకు సహాయక చర్యలు చేపట్టినట్టు తెలిపారు. మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు. ఘటనా స్థలికి ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపిస్తున్నట్టు ప్రధాని మోదీ.. సీఎంకు చెప్పారు. పూర్తి స్థాయిలో సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే 3 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు టన్నెల్ వద్దకు చేరుకున్నాయి. విజయవాడ నుంచి రెండు, హైదరాబాద్ నుంచి ఒక బృందం ఘటనా స్థలికి చేరుకున్నాయి. సింగరేణి నిపుణుల బృందం కూడా అక్కడికి వెళ్లనుంది. నాగర్‌కర్నూల్ కలెక్టర్, ఎస్పీ ఘటనా స్థలిలోనే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని దోమలపెంట సమీపంలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద శనివారం ఉదయం ప్రమాదం చోటుచేసుకుంది. ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ వద్ద మూడు మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ఇటీవల ప్రభుత్వం పనులను తిరిగి ప్రారంభించింది.

## మహిళలకు నెలనెలా... 2500 పథకం

(మొదటి తరువాయి)

ఈనెల 20నే ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణస్వీకారం చేశారు. సాయంత్రం కేబినెట్ సమావేశం ఏర్పాటు చేసి ఆయుష్మాన్ భారత్ పథకంపై నిర్ణయం తీసుకున్నారు. ఇక రేఖా గుప్తా ప్రమాణస్వీకారం రోజునే అతిషి ప్రెస్‌మీట్ పెట్టి.. తొలి కేబినెట్‌లోనే మహిళలకు రూ.2,500 పథకంపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు కదా? అని నిలదీశారు. ఈ పథకం ఎప్పుడు అమలు చేస్తున్నారో చెప్పాలని నిలదీశారు. దీనిపై శుక్రవారం రేఖా గుప్తా స్పందిస్తూ.. ఒక్క రోజు కాకముందే అతిషి విమర్శలు చేస్తున్నారంటూ తప్పుపట్టారు. కాంగ్రెస్, ఆప్ పాలించిన రోజులు గుర్తుచేశారు. మీరేం చేశారంటూ రేఖా గుప్తా తిరిగి ప్రశ్నించారు. తాజాగా మరోసారి అతిషి.. మహిళలకు రూ.2,500 పథకం గురించి లేఖ రాశారు. దీనిపై రేఖా గుప్తా ఎలా స్పందిస్తారో చూడాలి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 48, ఆప్ 22 సీట్లు సాధించాయి. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో కాషాయ పార్టీ అధికారాన్ని చేజిక్కించుకుంది. అనూహ్యంగా రేఖా గుప్తాకు ముఖ్యమంత్రి పదవి దక్కింది.

## కొప్పుల హరినాథ్ మనవడి బర్త్ డే కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 22(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ శనివారం రోజు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొప్పుల హరినాథ్ మనుమని బర్త్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు మరియు బేతి రాములు మాజీ కౌన్సిలర్ పుట్టినరోజు మరియు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఘనగాని మల్లేష్ ని ఇరువురిని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తలనీలాల కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపించాలి

**-రెవల్యూ షనరీ సోషలిస్టు పార్టీ**



**పర్వతగిరి, ఫిబ్రవరి 22 (తరంగాలు):** మండలంలో ప్రముఖ యాత్ర స్థలం ఐన అన్నారం షరీఫ్ దర్గాలో భక్తులు సమర్పించిన తలనీలాలను ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి టెండర్ లేకుండా అమ్మిన,కొన్న వారిని గుర్తించి జిల్లా అధికారులు కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయవలసిందిగా రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్నారం షరీఫ్ దర్గాలో తలనీలాలు మాయం చేసిన వారిని గుర్తించి వారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో, వరంగల్ జిల్లా కలెక్టర్ స్పందించి జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి నీ విచారణ అధికారిగా నియమించినప్పటికీ ఇంతవరకు తలనీలాలు అమ్మినవారు కొన్న వారిని గుర్తించకుండా విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారని, తలనీలాల కుంభకోణంపై విచారణ చేసినట్లయితే, కుంభకోణానికి పాల్పడిన వారిని గుర్తించి వారిపై చట్టం ప్రకారం అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించాడు. ఇప్పటికైనా సంబంధించిన జిల్లా అధికారులు ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా, తలనీలాల కుంభకోణంపై సంబంధిత అధికారులతో సమగ్ర విచారణ జరిపించాలని, అక్రమాలకు పాల్పడిన వారిని గుర్తించి చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయకపోతే అన్ని ప్రజాసంఘాలు,రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని,ఈ విషయంపై ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు.

## తెలంగాణ ప్రభుత్వ ఐదవ తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 22 (తరంగాలు)** తెలంగాణ ప్రభుత్వ గురుకులాల్లో 2025 - 26 విద్యా సంవత్సరానికి గాను 5 నుంచి 9వ తరగతిలోప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు నేడు అనగా తేదీ 23 ఆదివారం మహబూబాబాద్ పట్టణంలోని అనంతారం రోడ్డు లో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా ఫార్మసీ కళాశాలలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1-00 గంట వరకు నిర్వహించే ప్రవేశ పరీక్షకు విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఉదయం 10 గంటల లోపు చేరుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. స్వప్న రెడ్డి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా సరస్వతి విద్యాలయం ఇ/మీ వార్షికోత్సవ వేడుకలు












**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 22(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం) మండల కేంద్రంలో ని సరస్వతి విద్యాలయం ఇ/మీ పాఠశాలలో శనివారం రోజు వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు సాంస్కృతిక కార్యమాలతో అలరించారు. ముఖ్య అతిథిగా గా పోరెడ్డి రంగయ్య , మరియు మండల విద్యాధికారి కొత్త మహాదేవ రెడ్డి ,సీపీస్ హెడ్మాస్టర్ రాం దయాకర్ రెడ్డి, పాల్గొని విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కోసం పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య గౌడ్, కరస్పాండెంట్ తౌర్ర విష్ణు , వైస్ ప్రిన్సిపాల్ ఐలయ్య మరియు నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం వినోద, యాసలక్ష్మారెడ్డి,బిసు చందర్ గౌడ్, జన్నాయికోడే నగేష్, యాస కవిత ఇంద్రారెడ్డి , బ్రిలియంట్ స్కూల్ ప్రిన్సిపాల్ పావని కోటేశ్వరి ,పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ బూడిద శేఖర్ గౌడ్, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు విష్ణు, యాసిన్,సుధాకర్,సంతోష, సంధ్య,మాధవి, లలిత, మహేశ్వరి, మమత, అప్రజిత. శైలజ, లక్ష్మీ, ఉపేంద్ర, మానస , గంగ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న తెలంగాణా సర్కార్

**-విద్యార్థుల ప్రాణాలు పోతున్నా పట్టించ్చుకొని సీఎం**

**-పి.డి.ఎస్.యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్**




**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 22(తరంగాలు) ఖమ్మం :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నారాయణ,శ్రీచైతన్య కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలకు కొ మ్ము కాస్తుందని పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్,జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ లు రేవంత్ రెడ్డి ప్రభుత్వన్ని విమర్శించారు.రాష్ట్రంలో నిబం ధనలకు విరుద్ధంగా అనుమతి లేకుండానే ముందస్తు అడ్మిషన్లు జరుపుతున్న విద్యార్థుల ప్రాణాలు పోతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోకపోవడం విస్మయం కలిగిస్తుందని ప్రోగ్రెస్సివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనిటీ పి డి ఎస్ యూ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా పి.డి.ఎస్.యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరం లోని నారాయణ స్కూల్ నందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ చైతన్య,నారాయణ,ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు,తో పాటు అనేక పాఠశాలలు అనుమతులు లేకుండా విచ్చల విడిగా అడ్మిషన్లు నిర్వహిస్తున్నాయన్నారు.విద్యార్థుల తో పాటు వారి తల్లితండ్రులను యాజమా న్యాలు మోసం చేస్తున్నాయన్నారు.ఇంత యధేచ్ఛగా అడ్మిషన్లు జరుగుతున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.రాష్ట్రంలో విద్యార్థుల ప్రాణాలు పోతున్న ముఖ్యమంత్రి,అధికారులు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థ లకు వత్తాసు పలుకుతూన్నారని ప్రభుత్వం పై ఆవేదన వ్యక్తం చేశారు.ఎలాంటి అనుమతులు రాకముందే ముందస్తుగా ప్రైవేట్ విద్యాసంస్థలు అడ్మిషన్ల కార్యకలాపాలు నిర్వహిస్తున్నా సంబంధిత అధికారులు కనీసం తనిఖీలు చేయడం లేదన్నారు.కార్పొరేట్ విద్యాసంస్థలకు ముడుపులు తీసుకొని అనుమతులు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒక బ్రాం చ్కి అనుమతి తీసుకొని దానిపేరుతో రెండు మూడు బ్రాంచిలను నిర్వహిస్తున్నారన్నారు .అనుమతి ఒక చోట తరగతుల నిర్వహణ మరొక చోట చేస్తున్న విద్యాసంస్థలపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కళాశాలలకు అనుమతి రాకముందే అడ్మిషన్లు నిర్వహిస్తూ లక్షలాది రూపాయలు ఫీజు లు వసూలు చేస్తున్నారని తెలిపారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడీని అరికట్టడంలో ప్ర భుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అనుమతి లేని ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న విద్యాసంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అధిక ఫీజులు వసూలు చేసే విద్యాసంస్థలపై ప్రత్యక్ష ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా , నాయకులు వినయ్, శ్రీకాంత్, సందీప్ ,యశ్వంత్, సాదిక్,వెంకటేష్,అన్వేష్,ప్రసాద్,స్టాలిన్,లక్ష్మణ్,అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి చేయూత

**కేసముద్రం, ఫిబ్రవరి 22, (తరంగాలు)** చిన్ననాటి స్నేహితుడు గుండెపోటుతో అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబానికి శనివారం రూ.10వేలను తమ వంతు సహాయాన్ని బాల్యమిత్రులు అందించారు.కేసముద్రం మండలం ధన్నసరికి చెందిన గోపాల వెంకటరెడ్డి ఇటీవలే గుండెపోటుతో మృతి చెందాడు.కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్లో వెంకటరెడ్డికి చెందిన 1994-95 పదో తరగతి బ్యాచ్ క్లాస్మేట్లంతా కలిసి ఆయనకు సహాయం అందించేందుకు విరాళాలు సేకరించారు.కొద్ది నెలల క్రితం వెంకటరెడ్డి వైద్య చికిత్స కోసం రూ.41వేలు ఇచ్చారు.ఆ తర్వాత గుండెపోటుతో వెంకటరెడ్డి మృతి చెందాడు.వెంకటరెడ్డి కుమారుడు త్రివిక్ రెడ్డి కేసముద్రం విలేజ్ శ్రీ వివేకవర్ధిని హైస్కూల్లో ఐదో తరగతి చదువుతుండగా స్కూలు ఫీజు రూ.16వేలు చెల్లించాల్సి ఉంది.1994-95 బ్యాచ్ వెంకటరెడ్డి మృతి చెందిన విషయాన్ని కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ దృష్టికి తీసుకువెళ్లారు.దీంతో కరస్పాండెంట్ మానవతా దృక్పథంతో స్పందించి స్కూల్ ఫీజులో రూ.6వేలు మినహాయించారు.మిగిలిన రూ.10వేల ఫీజును 1994-95 బ్యాచ్ స్నేహితులు కరస్పాండెంట్ కు అందజేశారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ బాల్య మిత్రుడి కోసం పదో తరగతి బ్యాచ్ క్లాస్మేట్లంతా చేయూతనివ్వడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఆపదలో ఉన్న వారిని ఆదుకున్న వారే నిజమైన స్నేహితులని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో 1994-95 క్లాస్మేట్ వెల్ఫేర్ అసోసియేషన్ కోశాధికారి మిడతనపల్లి ప్రకాష్,చిట్యాల వీరన్న, కొండబోయిన శ్రీనివాస్,యాసారపు సతీష్,దేశబోయిన సుధాకర్ పాల్గొన్నారు.



# క్రీడా ప్రతిభతో గుర్తింపు













**-సింగరేణి డైరెక్టర్ సత్యనారాయణ రావు**
**-ఘనంగా కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 22(తరంగాలు):**
క్రీడల వల్ల ఆరోగ్యంతో పాటు గుర్తింపు సైతం లభిస్తుందని సింగరేణి డైరెక్టర్ ఈ అండ్ ఎం సత్యనారాయణరావు అన్నారు. సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నందు రెండు రోజులపాటు జరిగే కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్( మహిళా పురుషుల)పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సింగరేణి డైరక్టర్(ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణరావు మాట్లాడుతూ కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ పోటీలను సింగరేణి కార్పొరేట్ ఏరియా నిర్వహించుకోవటం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. క్రీడా ప్రతిభతో స్నేహభావంతో క్రీడలలో రాణించాలని క్రీడలు అనేవి శారీరక దృఢత్వానికి ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలుపుతూ ఈ పోటీలలో పాల్గొనే కోల్ ఇండియా పరిధిలోని లోని 9 బొగ్గు సంస్థల జట్లు అయిన సింగరేణి, బిసిసిఎల్, సిసిఎల్, సిఎంపిడిఐ, ఈసిఎల్, ఎన్‌సిఎల్, ఎస్‌ఈసిఎల్, ఎంసిఎల్,డబల్యూసిఎల్ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జిఎం పర్సనల్ వెల్ఫేర్ కవితా నాయుడు, గుర్తింపు సంఘం(ఏఐటియూసి) అడిషనల్ జనరల్ సెక్రటరీ మిరియాల రంగయ్య, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి) జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, సింగరేణి సిఎంఓఏఐ వైస్ ప్రెసిడెంట్ పి.రాజీవ్ కుమార్, డిజిఎం(పర్సనల్)లు కే.అజయ్ కుమార్, జి.రాజేంద్ర ప్రసాద్, అజయ్ కుమార్, వై.వి.ఎల్.వరప్రసాద్, బి.శివ కేశవరావు, డిజిఎం(సివిల్) పి.రాజశేఖర్, అధికారులు, యూనియన్ నాయకులు, స్పోర్ట్స్ సూపర్ వైజర్ లు , వెల్ఫేర్ ఎస్ అండ్ పిసి, ఈ అండ్ ఎం, సివిల్, మెడికల్, ఫారెస్ట్ శాఖల సిబ్బంది, 9 బొగ్గు సంస్థల జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ డి.ఎస్.పి. సి హెచ్ ఆర్ వి.ఫణీందర్ సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు


**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 22(తరంగాలు) ఖమ్మం :**
సైబర్ క్రైమ్ డిఎస్పి, సి హెచ్ ఆర్ వి.ఫణిందర్ ఆధ్వర్యం లో సైబర్ క్రైమ్ హెడ్ కానిస్టేబుల్ ఎం. ప్రసాద్,షి టీం కానిస్టేబుల్ యి.కిరణ్ కుమార్,సి సి ఎస్ కానిస్టేబుల్ డి.నరసింహరావ్ సైబర్ నేరాలపై,మహిళల పై జరిగే నేరాలపై మామిళ్ల గూడెం ప్రభుత్వం ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరాలపై జరిగే మోసాలు,మానవ అక్రమరవాణా మీద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా క్రిప్టో/బిట్‌కాయిన్ మోసాలు,పిరమిడ్/ఎం ఎల్ ఎం మోసాలు,జంప్డ్ డిపాజిట్ మోసాలు,అప్రమత్తత సూచనలు,ఈ విధంగా తెలియజేశారు. మీకు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే క్రిప్టో పెట్టుబడి ఆహ్వానాలను విశ్వసించవద్దు.




ఎటువంటి న్యాయమైన పెట్టుబడి ఖచ్చితమైన అధిక లాభాల హామీ ఇవ్వదు.నకిలీ ఎక్స్ఛేంజ్లు & వాలెట్లు, మోసపూరిత ప్లాట్‌ఫారమ్లు డిపాజిట్ తీసుకున్న తర్వాత మాయమవుతాయి.పిరమిడ్ స్కీమ్లు,కొత్త పెట్టుబడిదారులను ఆకర్షించడానికి మోసగాళ్లు కమిషన్లు ఆఫర్ చేస్తారు.ఏదైనా సంస్థ మీ ప్రైవేట్ కీ లేదా వాలెట్ వివరాలను అడిగితే అది మోసం.ముందు జాగ్రత్తలు గా నిజమైన సంస్థలను నిర్ధారించండి, నమ్మదగిన పేరు ఉన్న క్రిప్టో ఎక్స్ఛేంజ్లలో మాత్రమే ట్రేడ్ చేయాలని గుర్తుంచుకోండి. 2 ఎఫ్ ఎ(టూ-ఫ్యాక్టర్ అథెంటికేషన్) & హార్డ్వేర్ వాలెట్లను ఉపయోగించండి.అప్రమత్తంగా ఉండండి అని,డిజిటల్ అరెస్ట్, పెట్టుబడి మోసాలు,కొరియర్ మోసాలు,ఉద్యోగ మోసాలు,1930,ఎన్ సి ఆర్ పి పోర్టల్ గోల్డెన్ అవర్ యొక్క ప్రాముఖ్యత.గురించి తెలియజేసారు,ఎవరైన సైబర్ క్రైమ్ భారీ పడితే 1930 కాల్ లేదా www.cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు చేయండి అని తెలియజేసారు.ఈ కార్యక్రమములో వైస్ ప్రిన్సిపాల్,వైస్ ప్రిన్సిపాల్,కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి మండలంలో రెండు పాఠశాలల్లో రీడింగ్ రూమ్స్ ఏర్పాటు చేయాలి

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ**
**-గ్రంథాలయ సంస్థ కార్యకలాపాలపై సమీక్ష**



**ఖమ్మం జిల్లా బ్యూరో/ఫిబ్రవరి 22(తరంగాలు) ఖమ్మం:**
ప్రతి మండలంలో రెండు పాఠశాలల్లో రీడింగ్ రూమ్ లు ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ అన్నారు.శనివారం కలెక్టరేట్ లోని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఛాంబర్ లో అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ మాట్లాడుతూ...విద్యార్థులకు పుస్తక పఠనం పై ఆసక్తి కలిగేలా చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రతి మండలంలో రెండు పాఠశాలలను ఎంపిక చేసి,రీడింగ్ రూమ్ ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు.గ్రంథాలయ సంస్థకు రావాల్సిన సెస్ వసూలుపై దృష్టి పెట్టాలన్నారు.గ్రంథాలయాల మరమ్మత్తులు,అభివృద్ధి పై దృష్టి పెట్టాలన్నారు.నిధుల లేమి కారణంగా నిలిచిన పనులను అందుబాటులో ఉన్న నిధులతో పూర్తి చేయాలన్నారు.గ్రంథాలయం ద్వారా గత సంవత్సర నిధుల కేటాయింపు, ఖర్చు, రాబోయే సంవత్సరం నిధుల ప్రతిపాదనలు సమగ్రంగా అన్ని వివరాలతో రూపొందించి,సంస్థ సభ్యుల సమావేశం వచ్చే వారంలో ఏర్పాటుచేసి, సభ్యుల తీర్మానం పిదప ఆమోదానికి పంపాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత,జిల్లా గ్రంథాలయ సంస్థ ఇంచార్జ్ కార్యదర్శి అర్జున్, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**కేసముద్రం,ఫిబ్రవరి 22, (తరంగాలు)**
కేసముద్రం విలేజ్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించనైనది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీకటి వెంకట్రాం నర్సయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా గౌరవప్రదమైనదని ఆ వృత్తిలో చేరడం చాలా అదృష్టం అని తెలిపారు.వృత్తిలో రాణించాలంటే చాలా కష్టపడాలన్నారు.అప్పుడే భావిభారత పౌరులను తయారు చేయగలమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులుగా బి. శివకుమార్,ఎంఈఓ గా యశ్వంత్,డి ఈ వో గా హాసిని పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ బోధకులకు బహుమతులు అందజేయడమైనది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలమేళ.. మురిసిన విద్యార్థులు




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 22(తరంగాలు):**
కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని నేతాజీ రామవరం హై స్కూల్ నందు శనివారం బాలమేళా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం మండల విద్యాధికారి కాంప్లెక్స్ హెచ్ఎం డాక్టర్ ప్రభు దయాల్ ముఖ్యఅతిధిగా పాల్గొని ఈ బాలమేళాలో భాగంగా పిల్లలకి తరగతి వారీగా అన్ని సబ్జెక్టులలో రీడింగ్ రైటింగ్ స్కిల్స్ పరీక్షించడం జరిగింది. రాతపరీక్ష నిర్వహించారు. పద్యం భావ వ్యక్తికరణ స్టోరీ టెల్లింగ్ వంటి ఆక్టివిటీస్ నిర్వహించి వాటిలో ఉత్తమ ప్రతిభ సాధించిన విద్యార్థిని విద్యార్థులకి ఇంగ్లీష్ తెలుగు డిక్షనరీ పెన్స్ ని బహుమతులుగా ఇవ్వడం జరిగింది.

## అంత్యక్రియలో పాల్గొన్న రాజ్ కుమార్



**నర్సంపేట/దుగ్గొండి ఫిబ్రవరి 22 తరంగాలు:**
దుగ్గొండి మండలం దేశాయపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బొమ్మిని ఐలయ్య మరణించాడు. విషయం తెలుసుకున్న నర్సంపేట బిఆర్ఎస్ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్ శనివారం ఐలయ్య అంతిమ యాత్రలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఐలయ్య అంతిమయాత్రలో రాజ్ కుమార్ తో పాటు దేశాయపల్లి మాజీ ఎంపీటీసీ మార్తాల రాజు, మాజీ సర్పంచి పోశాలు తో పాటు మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జయశ్రీ కుటుంబ సభ్యులకు ఎంపీ డీకే అరుణ పరామర్శ



**నర్సంపేట ఫిబ్రవరి 22 తరంగాలు:**
బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ రెడ్డి మరియు బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాపరెడ్డి తల్లి గోగుల జయశ్రీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ శనివారం నర్సంపేట పట్టణంలో జయశ్రీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పరామర్శించిన వారిలో బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్, వరంగల్ ఖమ్మం నల్గొండ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సతీష్, పెసరు విజయ చందర్ రెడ్డి, కంటెస్టెడ్ అభ్యర్థి పుల్లారావు, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాకం హరిశంకర్ తో పాటు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో నివాళులర్పించారు.

# అఖిల భారత పద్మశాలి సంఘం మహాసభ

**-17వ అఖిల భారత పద్మశాలి సంఘం మహాసభ మరియు 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఈ నెల 09.03.2025.ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ నాంపల్లి హైదరాబాద్ నందు జరిగే మహాసభ పోస్టర్ ఆవిష్కరణ.**





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 22 (తరంగాలు)**
మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని మార్కండేయ గుడిలో జరిగిన రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ కుల బాంధవులతో భక్త మార్కండేయ శివునికి పూజ చేసిన అనంతరం,భక్త మార్కండేయ చిత్రపటానికి పూలమాల వేసి,సంఘ బాధ్యత సమావేశం నిర్వహించిన అనంతరం ఈ నెల 09.03.2025.ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ నాంపల్లి హైదరాబాద్ నందు జరిగే 17వ అఖిల భారత పద్మశాలి సంఘం మహాసభ మరియు 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామచందర్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు చిలుక మారి వెంకటేశ్వర్లు,అనుమండ్ల వెంకటేశ్వర్లు,కైరం కొండ యాదగిరి,బొమ్మ వెంకటేశ్వర్లు, కల్వకుంట్ల శ్రీనివాస్, కొమ్మాకుల రాజేశ్వరరావు,బాల్నే సుమన్,చెన్నూరి విజయలక్ష్మి మరియు జిల్లాలోని పద్మశాలి మండల అధ్యక్షులు, గ్రామ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు ప్రాంత సమస్యల పరిష్కారానికై దశలవారి పోరాటం..





**-తొర్రూరు ఆర్టీవో గణేష్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు**

**తోరూర్ ఫిబ్రవరి 22 తరంగాలు న్యూస్**
తొర్రూరు ప్రాంత సమస్యల పరిష్కారానికి పాలకులు నిర్లక్ష్యం పై దశల వారి పోరాటాలను ఉధృతం చేస్తామని వామపక్ష పార్టీల నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం రోజు తొర్రూర్ లో ఆర్డీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు.తొర్రూరు ప్రాంత సమస్యల పై వామపక్ష పార్టీల నాయకులు ధర్నాను ఉద్దేశించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూన్నా, సిపిఐ రాష్ట్ర నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్ లు మాట్లాడుతూ, తొర్రూరులో మంజూరైన 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని, ఆస్పత్రి నిర్మాణాన్ని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పట్టణ కేంద్రంలో నిర్మించాలని, తొర్రూరు పట్టణంలో ప్రైవేటు భూమిని కొనటానికి నిధుల కొరత ఉంటే వామపక్ష పార్టీలు జోల పట్టుకుని నిధులు వసూలు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామని అన్నారు.దీనిలో ప్రజాప్రతినిధులు కూడా పాల్గొనవచ్చని ఆహ్వానించారు. తొర్రూరు ప్రధాన రహదారిపై డ్రైనేజీని నిర్మాణాన్ని పూర్తి చేస్తూ కరెంటు పోల్స్ తొలగించాలని రోడ్డు నుండి డ్రైనేజీ వరకు సిసి రోడ్డు నిర్మించాలని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ పనులు జరగకపోవటం తో వాటి నిర్మాణానికి వచ్చిన నిధులు మురిగిపోతున్న, ప్రభుత్వం స్పందించకపోవడం సరి కాదన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి ఇల్లు లేని వారికి నివాసాన్ని కల్పించాలని అన్నారు. డివిజన్ కేంద్రమైన తోరూరులో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు ముఖ్యంగా ఎస్ టి ఓ, ఫైర్ స్టేషన్,ఇరిగేషన్ ఆఫీస్ తో పాటు మినీ స్టేడియం, బాలికల హై స్కూల్, పాలిటెక్నిక్ కాలేజ్ లు తదితర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన నిర్మాణాన్ని చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు రైతులకు అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని అన్నారు. ఆర్డీవోకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపై స్పందించిన ఆర్డీవో మీ డిమాండ్ల ను జిల్లా కలెక్టర్ కు పంపిస్తారని హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం తొర్రూర్ మండల కార్యదర్శి ఎండీ యాకుబ్, సిపిఐ తొర్రూర్ మండల బందు మహేందర్ , సిపిఐ మండల సహాయ కార్యదర్శి కిరణ్ , వీరన్న, జమ్మల శ్రీను, సోమిరెడ్డి, గుద్దేటి సాయి మల్లు, ఉమ్మగాని యాకయ్య, దొమ్మటి సోమయ్య వెంకట్ రెడ్డి, యాకన్న,తిమ్మిడి రవి, ధరావత్ యాకన్న, తాళ్ల వెంకటేశ్వర్లు, జితేందర్ రెడ్డి, వెంకన్న, మహేందర్ మురళి సంతోష్ నందీశ్వర్, సాయిలు, యాకయ్య, లక్ష్మయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు...

# నూతన వధువరులను ఆశీర్వాదించిన ఎమ్మెల్యే దొంతి



**చెన్నారావుపేట ఫిబ్రవరి 22 (తరంగాలు)**
చెన్నారావుపేట మండలంలోని ఝల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బోడ తిరుపతి-పద్మ దంపతుల కుమారుడి వివాహ కార్యక్రమంలో పాల్గొన్ని నూతన జంటను ఆశీర్వాదించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి వారితో పాటు చెన్నారావుపేట మండల మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బాలు, నాయకులు రామచంద్రు నాయక్, జరుపుల ప్రవీణ్,బిట్ల శ్రీనివాస్,యాకుబ్ పాషా, వీరాస్వామి,బోడ కిషన్, జరుపుల బిక్షం, రజినీకార్ రెడ్డి, మహేందర్,మెండె విజేందర్, రంజిత్ కూమార్,విజయ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# నలంద జూనియర్ కళాశాలలో వీడుకోలు సంబరాలు







**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 22 (తరంగాలు)**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నలంద జూనియర్ కళాశాలలో వీడికోల్ పార్టీ సమావేశం జరిగింది ఈ కార్యక్రమనికి నలంద జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గట్ల శ్రీపాల్ రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ తెలంగాణ ఉద్యమ నేత, మహబూబాబాద్ జిల్లా జేఏసీ కన్వీనర్, నలంద విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ డోలి సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ క్రమశిక్షణ, నైపుణ్యం, పట్టుదల కలిగిన, విద్యార్థి, విద్యార్థులు ప్రతి ఒక్క విద్యార్థి విద్యని అభ్యసించి తల్లిదండ్రులకు, కళాశాలకు, మంచి పేరు తీసుకురావాలని అనునిత్యం లక్ష్యసాధనలో ముందుకు సాగాలని ప్రసశించారు. నిరంతరం శ్రమతో సాధన చేస్తే విజయం సాధించవచ్చు అని ప్రసంగం ఇచ్చారు. నలంద జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గట్ల శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు ఆశయాలను, ఆశయాలకు అనుగుణంగా పెద్ద లక్ష్యాన్ని పెట్టుకుంటే చిన్న లక్ష్యాన్ని సాధించవచ్చు కావున ప్రతి ఒక్కరూ ఇష్టపడే చదవాలి అని ప్రసంగించారు. నలంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వై కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మనం ఏం సాధించాలి అనే లక్ష్యం ప్రణాళిక, క్రమశిక్షణ ఉంటే సాధించలేనిది ఏది కూడా ఉండదని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డోలి సాధన, మాజీ వార్డు కౌన్సిలర్ డోలి లింగబాబు, అధ్యాపకులు జూనియర్, సీనియర్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పునీత రాయప్ప బోధన పీఠ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**చెన్నారావుపేట ఫిబ్రవరి 22 (తరంగాలు)**
చెన్నారావుపేట మండలం తిమ్మరహేన్ పహాడ్ గ్రామంలో ఈ రోజు పునీత రాయప్ప బోధన పీఠ గ్రామ పండుగ వేడుకల్లో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మధవరెడ్డి ముఖ్య అతీథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏసుక్రీస్తు ఆశీస్సులు నియోజకవర్గ ప్రజల పైన గ్రామ ప్రజల పైన మండల ప్రజల పైన ఎల్లప్పుడూ ఉంటాయన్నారు.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మండల అధ్యక్షుడు మండల నాయకులు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గ్రామ కాంగ్రెస్ నాయకులు పాస్టర్ లు తదితరులు పాల్గొన్నారు..

# కుంభమేళలో పుణ్య స్నానమాచరించిన మహబూబాబాద్ ఎంపీ ప్రయాగరాజ్

**కుంభమేళా లో పుణ్య స్నానమాచరించిన మహబూబాబాద్ ఎంపీ... పోరిక బలరాం నాయక్.**





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 22 (తరంగాలు)**
ప్రయాగరాజ్ కుంభ మేళా సందర్భంగా ఇవాళ త్రివేణి సంగమంలో పుణ్య స్నానమాచరించిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్. ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ పరమ పవిత్రమైన కుంభమేళాలో స్నానం సరికొత్త ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది అన్నారు.తెలంగాణ రాష్ట్ర,మహబూబాబాద్ పార్లమెంట్ ప్రజలందరికీ సుఖశాంతులు ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు.

# గ్రామస్తులకు సమాచారం లేకుండా కేవలం తెలిసిన వాళ్లతో ఉపాధి హామీ పనులు ప్రారంభించిన ఫీల్డ్ అసిస్టెంట్







**చెన్నారావుపేట ఫిబ్రవరి 22 (తరంగాలు)**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,ఉప్పరపల్లి గ్రామంలో గ్రామస్తులకు సమాచారం లేకుండా కేవలం తెలిసిన వాళ్లతో ఉపాధి హామీ పనులు ఫీల్డ్ అసిస్టెంట్ గుగులోతు రమేష్ ప్రారంభించాడని భూమిలేని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం ఫీల్డ్ అసిస్టెంట్ గుగులోతు రమేష్ కు అనుకూలంగా పనిచేసే వ్యక్తులకు మాత్రమే సమాచారాన్ని అందించి ఉపాధి హామీ పనులు ప్రారంభించాడని, మరి భూమిలేని రైతులు వారి జీవనం గడిచేది ఎలా అని ప్రశ్నించారు.

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI. TELTEL/2022/83463 Tharangalu Daily News Paper

# రైల్వే మూడో లైన్ పనుల పరిశీలన రైల్వే సార్లూ మూడోలైనుకు ఫ్లాట్ఫారం లేకుంటె రైలెట్లెక్కాలే..?

**-నాలుగో నంబర్ ఫ్లాట్ ఫారం లేకుంటే తీవ్ర ఇబ్బందులు తప్పవు.**
**-పిల్లలు, వృద్ధులు, గర్భిణీ మహిళల సంగతేమిటి..?**
**-శంతన్ రామరాజు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,**
**-జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 22 (తరంగాలు)**

రైల్వే సార్లూ నాలుగో నంబర్ ఫ్లాట్ ఫారం లేకుండానే మూడో లైన్ ఎట్లేస్తరని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అధికారులను ప్రశ్నించారు. మూడో లైన్ నిర్మాణంతో మహబూబాబాద్ రైల్వేస్టేషన్లో వరంగల్ తరహాలో నాలుగో ఫ్లాట్ ఫారం నిర్మించాల్సి ఉంది. కానీ ఇందుకు భిన్నంగా పనులు జరుగుతున్నాయని తెలుసుకున్న శంతన్ రామరాజు రైల్వే అధికారులను ప్రశ్నించారు. అయితే పై అధికారుల ఆదేశానుసారమే పనులు చేస్తున్నామని అధికారులు తెలిపారు. అనంతరం శంతన్ రామరాజు మాట్లాడుతూ అమృత్ భారత్ స్టేషన్ గా ఎంపికై 39కోట్లతో మహబూబాబాద్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు సాగుతున్న క్రమంలో మూడో లైన్ నిర్మాణం జరుగుతోందన్నారు. అయితే కొత్తగా వేస్తున్న లైనుకు రెండువైపులా ఫ్లాట్ ఫారాలను నిర్మించాల్సి ఉండగా శ్రీనివాస్ టాకీస్ వైపు నిర్మించకపోవడం సరైందికాదన్నారు. వృద్ధులు, పిల్లలు, గర్భిణీలు ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఎక్కి మూడో ఫ్లాట్



ఫారం చేరుకొని రైలెక్కడం కష్టంతో కూడుకున్న పనన్నారు. లిఫ్ట్ లు, ఎస్కలేటర్లు పెట్టినా సమస్యలు తప్పవన్నారు. ఈవిషయాన్ని ఇలాగే వదిలేస్తే మున్ముందు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురికాక తప్పదని హెచ్చరించారు. రోజూ ఐదువేల మందికిపైగా ప్రయాణీకులు, ఐదు లక్షలకు పైగా ఆదాయంతో కాజీపేట విజయవాడ జంక్షన్ల మధ్య ముఖ్య స్టేషన్ గా మహబూబాబాద్ విరాజిల్లుతోందని తెలిపారు. ఇంత రద్దీవున్న స్టేషన్లో మౌలికసదుపాయాల కల్పన పక్కాగా ఉండాల్సినా కూడా అధికారులు సరైన ప్రణాళికతో ముందుకు పోవడంలేదని ఆరోపించారు. అదేవిధంగా ఇంతపెద్ద స్టేషన్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ కూడా ఇంకోటి నిర్మించాలని సూచించారు. మూడోలైన్ పూర్తయితే పార్కింగ్ ప్లేస్ పోను రాకపోకలకు ఇబ్బంది అయ్యే ప్రమాదం ఉంది. కాబట్టి క్లబ్ పక్కనుండి కూడా స్టేషన్ కు గేట్ నిర్మిస్తే శ్రీనివాస సెంటర్లో ట్రాఫిక్ చాలావరకు తగ్గుతుందన్నారు. గత పదేళ్ల కాలంలో అధికారులకు ప్రజాప్రతినిధులకు నడుమ సరైన సారూప్యత లేకపోవడంతో అనుకున్న అభివృద్ధి జరగలేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 56కోట్ల కేంద్ర నిధులు ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ఇస్తే వినియోగించుకోలేని ఆశక్తత గత పాలకులదని ఎద్దేవాచేశారు. మరో ఫ్లైఓవర్ నిర్మాణంతోపాటు లాస్ట్ గేట్, సూర్య టాకీస్ దగ్గరి గేట్ ను తెరిస్తేనే ట్రాఫిక్ తగ్గుతుందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఉంటే మానుకోట రైల్వే కష్టాలు ఎప్పుడో తీరేవన్నారు. ఈసమస్యపై ఎమ్మెల్యే మురళీ నాయక్ హైదరాబాద్ లోని రైల్వే అధికారులతో చర్చలు జరుపుతున్నారన్నారు. ఏదేమైనా రైల్వే అధికారులు వాస్తవ పరిస్థితులకనుగుణంగా ప్రతిపాదనలు పంపి అభివృద్ధి పనులు పూర్తిచేయాలన్నారు. అదేవిధంగా ఈప్రాంతంలో పీరియాడికల్ ఓవర్ హౌలింగ్ (పివోహెచ్) నిర్మాణానికి ఎంపీ ఎమ్మెల్యేలు తీవ్రంగా కృషిచేస్తున్నానన్నారని తెలిపారు. దీనిద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా పదివేల మందికి ఉపాధి దొరికే అవకాశం ఉందన్నారు. ఇంకా ఈకార్యక్రమంలో సాయికిరణ్ నేత, జక్క శంతన్ తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డును పరిశీలించిన అదనపు కలెక్టర్





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 22 (తరంగాలు)**

మహబూబాబాద్ మునిసిపాలిటీ కి చెందిన డంపింగ్ యార్డును, పట్టణంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను శనివారం (స్థానిక సంస్థల) అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో పరిశీలించారు. ఈ సందర్భంగా మునిసిపాలిటీ నుంచి ఎంత చెత్త సేకరణ జరుగుతోంది, ఎన్ని ట్రాక్టర్లు, ఆటోలు ఉన్నాయని అడిగారు. రోజుకు ఎన్ని మెట్రిక్ టన్నుల చెత్తను ట్రాక్టర్లు, ఆటోల ద్వారా డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో సేకరించిన చెత్తను యార్డులో వేరు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. అదేవిధంగా పట్టణంలోని కూరగాయల మార్కెట్, ఇతర ప్రాంతాలలో చెత్త సేకరణ, పారిశుద్ధ్య నిర్వహణ పనులను తనిఖీ చేసి, కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ఎన్.రవీందర్, శానిటరీ ఇన్స్పెకర్ కర్ణాకర్, తోట రాజేష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ క్రాంతీ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థిని గెలిపించండి

**-ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అగ్రకులాల నోట్లను తిరస్కరించి, ఓట్లను బీసీలకు వేయండి.**
**-రాష్ట్రంలో రెడ్ల పాలన పోవాలంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలను గెలుపించాలి.**
**-ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి పూల రవీందర్ గెలుపు-రాష్ట్ర రాజకీయాలకు మలుపు.**
**-బీసీ ఎమ్మెల్సీని గెలిపించి అగ్రకుల ఉపాధ్యాయ సంఘాలకు ఎన్నికల్లో గుణపాఠం నేర్పాలి.**
**-ఐదు శాతం ఉన్న రెడ్లు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎలా గెలుస్తారు.**
**-ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలు గెలిస్తే 2028లో బీసీ సీఎం ఖాయం.**
**-ఈ ఎన్నికలు బడుగుల ఆత్మగౌరవానికి, బలిసినోళ్ళ ఆధిపత్యానికి మధ్య జరుగుతున్న పోరు.**
**-బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 22 (తరంగాలు)**

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో బిసి అభ్యర్థి పూల రవీందర్ ను బీసీలంతా ఏకమై భారీ మెజార్టీతో గెలిపించాలని బీసీలను గెలిపించడం ద్వారా రాష్ట్రం లో బీసీల రాజకీయ శకం ప్రారంభమవుతుందని రాష్ట్ర రాజకీయాలను రేపటి భవిష్యత్ లో బీసీలే శాసించనున్నారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గుండగాని వేణు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీ అభ్యర్థులను గెలిపించడానికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి 26వ తేదీ వరకు ఎన్నికలు జరిగే జిల్లాలో ఓటు మనదే- సీటు మనదే మేము ఎంతో మాకు అంత అనే నినాదంతో ప్రచార యాత్ర నిర్వహిస్తున్నామని, అందులో



భాగంగానే మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థి పూల రవీందర్ ను బీసీ, ఎస్సీ ఎస్టీ మైనార్టీలు అంతా సంఘటితమై గెలిపిస్తే రాష్ట్ర రాజకీయాలలో రెడ్ల రాజకీయాలకు అడ్డుకట్ట వేసి, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి బీసీ సీఎం కావడం ఖాయమని అన్నారు. నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం 27 వేల ఓట్లు ఉంటే కేవలం 2000 ఓటు మాత్రమే రెడ్డి సామాజిక వర్గానికి ఉన్నాయని, మిగతా 25 వేల ఓట్లు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలే ఉన్నాయని ఎన్నికలు ఐదు శాతం కూడా లేని రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు నలుగురు అభ్యర్థులు నిలబడితే 90 శాతం ఉన్న బీసీలు ఒక్కరే ఉన్నారని దీనితో బీసీల ఓటు బీసీలు వేసుకున్న 100% విజయం సాధించి రారని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఐదు శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి అన్ని ఉపాధ్యాయ సంఘాలు గెలుపు గుర్రాల పేరుతో రెడ్లకు బి పామ్ లు ఇచ్చాయని, బీసీలకు మాత్రం టికెట్లు నిరాకరించి బహుజనులను అవమానించారని, అందుకే ఈ ఎన్నికలలో నల్లగొండ, వరంగల్, ఖమ్మం నియోజక వర్గంలో ఓటును ఆయుధంగా చేసుకుని రెడ్ల పాలనకు బహుజనులు అంత ఏకమై వారికి చరమగీతం పాడాలంటే ప్రస్తుతం జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో "బీసీల ఓటు బీసీలకే వేయాలని ఆయన పిలుపునిచ్చారు" అగ్రకుల అభ్యర్థుల నోట్లను ఉపాధ్యాయ సమాజం తిరస్కరించి బీసీ అభ్యర్థులకు ఓట్లు వేయాలని తద్వారా బీసీల రాజకీయ అధికారానికి పునాదులు పడి 2028 లో తెలంగాణ రాష్ట్రంలో బీసీ రాజ్యం సిద్ధిస్తుందని ఆయన తెలిపారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర చట్టసభలలో ఐదు శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి 43 ఎమ్మెల్యేలు ఉన్నారని 17 మంది పార్లమెంట్ సభ్యులలో పదిమంది ఎంపీలు ఉన్నారని, మళ్లీ తెలంగాణలో రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించిన అభ్యర్థులను గెలిపించడం ద్వారా బీసీలు తమకు తామే రాజకీయ సమాధి చేసుకుంటారనే విషయాన్ని బీసీలు గ్రహించాలని ఆయన కోరారు. నియోజకవర్గం నుండి ఉపాధ్యాయ అభ్యర్థిగా బరిలో ఉన్న పూల రవీందర్ గెలుపు ఇప్పటికే కాయమైందని ఇక మెజార్టీ నే మిగిలి ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు ఈ ఎన్నికలలో బీసీల రాజకీయ చైతన్యాన్ని, ఐక్యత ను చూపెట్టి బీసీల తడాఖాను చూపించాలని ఆయన పిలుపునిచ్చారు బిసిల గెలుపుతో రాష్ట్ర రాజకీయా చిత్రపటమే మారిపోనుందని, బీసీల గెలుపు రాజకీయాలకు మలుపు అన్నారు. బీసీలు గెలువడం ద్వార బీసీల ఆత్మగౌరవం పెరుగుతుందన్నారు, బీసీలలోని ప్రతి ఒక్క వ్యక్తి తాము గెలిచినట్లుగా భావించి అఖండ మెజార్టీతో బీసీ అభ్యర్థులను గెలిపించి ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీల వాదాన్ని నిలబెట్టాలని ఆయన బీసీలకు విజ్ఞప్తి చేశారు తెలంగాణ రాష్ట్రంలో రెడ్ల పాలనకు చరమగీతం పాడాలంటే ఈ ఎమ్మెల్సీ ఎన్నికలే బీసీలు వేదికగా చేసుకోవాలని, ఈ ఎన్నికలలో అగ్రకులాలకు బీసీలు తమ ఓట్లు నిరాకరించడం ద్వారా వారిని ఓడించి,బీసీలను గెలుపించి బీసీలు రాజకీయ అధికారం కైవసం చేసుకోవాలని ఆయన పిల్పునిచ్చారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు చెన్నూరు విజయలక్ష్మి, జిల్లా అధికార ప్రతినిధి మహంకాళి భూపతి, సాయి కుమార్ యాదవ్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# బెటాలియన్ శ్రీనివాస్ సేవలు చిరస్మరణీయం

**ముస్లిం హక్కుల పోరాట సమితి స్టేట్ ఆర్గనైజర్ మహమ్మద్ రియాజ్**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 22(తరంగాలు):**

బెటాలియన్ శ్రీనివాస్ సేవలు చిరస్మరణీయమని ముస్లిం హక్కుల పోరాట సమితి స్టేట్ ఆర్గనైజర్ మహమ్మద్ రియాజ్ అన్నారు. కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని రామ టాకీస్ ఏరియాలో శనివారం సీనియర్ కాంగ్రెస్ నేత ప్రజల అభిమన్యుడు దివంగత బెటాలియన్ శ్రీనివాస్ 11వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి హాజరైన మహమ్మద్ రియాజ్ మాట్లాడుతూ బెటాలియన్ శ్రీనివాస్ చిన్న వయసులోనే కాంగ్రెస్ పార్టీలో చేరి ఆ పార్టీకి ఎనలేని సేవలు అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఇటు పార్టీకి అటు ప్రజలకు సైతం సేవలందించిన వ్యక్తి మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. ఆయన అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని మహమ్మద్ రియాజ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ శ్రీనివాస్ సతీమణి బొందుగుల జ్యోతి కుమారుడు బొందుగుల యశ్వంత్ కుటుంబ సభ్యులు స్నేహ బొందుగుల యామిని గుర్రం అనిల్ కుమార్ దుర్గా భవాని తదితరులు పాల్గొన్నారు.


# చెక్ పోస్టులో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తనిఖీ

**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 22(తరంగాలు) ఖమ్మం :**




కొత్త లింగాల చెక్ పోస్టులో ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో చెక్ పోస్టుల్లో పోలీసుల పనితీరును పరిశీలించే ప్రక్రియలో భాగంగా కామేపల్లి మండలం కొత్త లింగాల వద్ద గల చెక్ పోస్టును పోలీస్ కమిషనర్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా సీపీ అక్కడ విధుల్లో గల పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగే ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. వాగులు,నదీ పరివాహక ప్రాంతాల్లో ఇసుక తవ్వకాల ప్రాంతాలను గుర్తించి నిఘా పెంచాలని సూచించారు. ఇసుక అక్రమంగా రవాణా చేసినా,నిల్వ ఉంచినా వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించడం,కేసులు నమోదు చేయడం,వాహనాలను జప్తు చేయాలన్నారు. అధికారుల సమన్వయంతో ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం నిఘా పెట్టి పూర్తిస్థాయిలో నిర్మూలించాలని సూచించారు. జీరో బిల్లులు,డబుల్ ట్రిప్,అదనపు లోడ్,నకిలీ బిల్లులు,తప్పుడు వాహనంలో రవాణా,తప్పుడు గమ్యం స్థానం,అలాంటి ఉల్లంఘన, అక్రమాలపై కేసులు నమోదు చేయాలని సీపీ సునీల్ దత్ అన్నారు.

# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 22 (తరంగాలు)**

శనివారం రాత్రి మహబూబాబాద్ జిల్లా, బయ్యారం



మండలం నామాలపాడు లోని ఏకలవ్య రెసిడెన్షియల్ హై స్కూల్, (ఈఎంఆర్ఎస్ ) లో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సందర్శించి పిల్లలతో ముచ్చటించారు,వారితో కలిసి భోజనం చేసి వసతి గృహంలో అందుతున్న సేవలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని వారికి సూచించారు, స్టడీ అవర్ లో ఉన్న పిల్లలతో సబ్జెక్టుల వారిగా వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు,వసతి గృహం లోని పరిసరాలను పరిశీలించి మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని రాత్రి వేళల్లో పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని సూచించారు,

# విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు సిద్ధం కావాలి

**-స్టేట్ లెవెల్ మోటివేషన్ స్పీకర్ గాజుల సునీల్**

**-మోడల్ పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం**







**గణపురం ఫిబ్రవరి 22 (తరంగాలు):**
విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు సిద్ధం కావాలని స్టేట్ లెవెల్ మోటివేషన్ స్పీకర్ గాజుల సునీల్ అన్నారు. శనివారం మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతి ఆధ్వర్యంలోమండల కేంద్రంలోనిమోడల్ పాఠశాల పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి విశ్రాంత ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు బోనాల రాజమొగిలి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు అమూల్యమైన అనుభవాలు, పరీక్షలు రాయబోయే విద్యార్థులకు మెలకువలు, సలహాలు,సూచనలను చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్ ,రజిత,మంజుల,రాజు,భరత్ తాళ్లపల్లి సదానందం లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# చట్టాలు బాధితులకు భరోసానివ్వాలి

**విశ్వ సమాజం వ్యవస్థాపకులు... విశ్వ జంపాల.**






**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 22 (తరంగాలు)**
చట్టాలు నేరస్తులను శిక్షించడానికి మాత్రమే కాదు బాధితులకు భరోసా నివ్వాలని ప్రముఖ న్యాయవాది విశ్వ సమాజం వ్యవస్థాపకులు, విశ్వ జంపాల అన్నారు. శనివారం నాడు గార్ల మండల కేంద్రంలోని విశ్వ న్యాయవాద కార్యాలయంలో యువ న్యాయవాదులైన కందుకూరి ప్రవీణ్ బాబు, కందుకూరి లక్ష్మణ్ లకు పాత కొత్త క్రిమినల్ మేజర్ చట్టాల టేబుల్స్ తో ఉన్నటువంటి ఏ ఎల్ టి పబ్లికేషన్ పుస్తకాలను విశ్వ బహూకరించారు.అనంతరం విశ్వ మాట్లాడుతూ యువ న్యాయవాదులు చట్టాలపై పూర్తి పట్టు సాధించి బాధితులకు న్యాయం చేస్తూ అండగా నిలవాలని అన్నారు. న్యాయవాదులు నిరంతరం చట్టాలను అధ్యయనం చేస్తూ బాధిత ప్రాంతాలను, ప్రజలను సందర్శిస్తూ రాజ్యాంగపరమైన హక్కులపై అవగాహన కల్పిస్తూ చైతన్యం చేయాలన్నారు. చట్టాలు సమాజ అభివృద్ధికి శోధక శక్తులుగా ఉండాలి తప్ప ప్రజలపై నియంత్రత్వ అణచివేత ధోరణలతో ఉండకూడదన్నారు.ఈ కార్యక్రమంలో బహుజన సాహిత్య వేదిక జిల్లా అధ్యక్షులు వజ్రం నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస రావు, సిపిఎం జిల్లా కౌన్సిల్ సభ్యులు కందునూరి శ్రీనివాస రావు, నాయకులు దాసరి మల్లేశం, పుస్తక బహుమతి గ్రహీతలు యువ న్యాయవాదులు కందుకూరి ప్రవీణ్ బాబు, కందుకూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు ను పట్టివేత

**ఎస్సై సురేష్**



**నర్సింహుల పేట ఫిబ్రవరి 22, తరంగాలు**
మండ లంలోని అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేయనైనది ఎస్సై హెచ్చరించారు. ఎర్ర చెక్రుతండాకు చెందిన జాటోత్ శీను కు చెందిన ట్రాక్టర్ ను నర్సింహుల పేట లో, కొమ్ముల వంచ శివారు దుబ్బ తండకు చెందిన జాటోతు రాజు చెందిన ఇసుక ట్రాక్టర్లను పడమటిగూడెంలో పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ ఇసుక ట్రాక్టర్లను స్వాధీన పరుచుకొని డ్రైవర్లు,ఓనర్లపై కేసు నమోదు చేయనైనది. గ్రామంలో అక్రమంగా ఇసుక తరలిస్తే 100 నెంబర్ కు సమాచారం అందించాలని ఎస్సై సురేష్ తెలిపారు.

# సంపూర్ణ సురక్ష కేంద్రం అధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు









**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 22 (తరంగాలు)**
శనివారం బయ్యారం మండలం గంధంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని, కొత్తపేట సబ్ సెంటర్ పరిధిలోని నామాలపాడు, సమ్మక్క సారక్క టెంపుల్ పరిధిలో "సంపూర్ణ సురక్ష కేంద్రం" ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ,ఈ మెగా హెల్త్ క్యాంపు దాదాపు 284 మందిని ఓపి ద్వారా పాల్గొన్నారని,ఇందులో అందరికీ జనరల్ చెకప్ తో పాటు బీపీ షుగర్, చెవి ముక్కు గొంతు, స్త్రీ వైద్య నిపుణులచే స్త్రీలను కూడా పరీక్షలు చేశామన్నారు., అదేవిధంగా శ్రీ సత్య లైన్ ఐ హాస్పిటల్స్ సహాయ సహకారంతో ఉచిత కంటి పరీక్షలు చేయడం జరిగిందని రెండు వారాల నుంచి దగ్గు ఉన్న వాళ్ళందరికీ, క్షయ వ్యాధికి సంబంధించిన తెమడ పరీక్ష తీసుకున్నామన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కల్పించామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్,స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ కీర్తి, డాక్టర్ ఉస్మాన్, డాక్టర్ సాగర్, డాక్టర్ వరుణ్, డాక్టర్ శివ, డాక్టర్ పృథ్వి, హెల్త్ ఎడ్యుకేటర్స్ కెవి రాజు,పురుషోత్తం సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, ఎన్ టి ఈ పి కోఆర్డినేటర్ నీలిమ శ్వేత, అశోక్,,సంపూర్ణ సురక్ష కేంద్ర మేనేజర్ రమేష్, కౌన్సిలర్ రమేష్ ఎస్టీ రమేష్, నూతన్, ఫార్మసిస్ట్ ప్రసాద్ సూపర్వైజర్ కృష్ణ చైతన్య,, దిశ సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బీసీల దళపతి ఊ సాంబశివరావు జయంతి వేడుకలు

**-మన ఓటు మనకే, బీసీలు సగం , బీసీలకు సగం వాటా దక్కాల్సిందే,మానమెంతో మన కంత, ఘనంగా బీసీల దళపతి ఊ. సాంబశివరావు 78వ జయంతి వేడుకలు-.సామాజిక వేత్త డా: పరికిపండ్ల అశోక్.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 22 (తరంగాలు)**
ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళ పే వర్గాల సామాజిక ఉద్యమకారుడిగా, ఉద్యమాల ఉపాధ్యాయుడిగా, అందరికీ సుపరిచితమైన ఉ.సాంబశివరావు 78 వ పుట్టినరోజును పురస్కరించుకుని , బిసి వాద సిద్ధాంత అవగాహనతో కూడిన సామాజిక న్యాయ కార్యాచరణ ప్రణాళిక అయినటువంటి బీసీలు సగం బీసీలకు సగం వాటా అనే శీర్షికతో తాను రచించిన, బి. సీ . ల సిద్ధాంత గ్రంథం బీసీ మ్యానిఫెస్టో ఆవిష్కరించడం నిజంగా వారికి ఘన నివాళి అర్పించినట్లు అవుతుందని, తెరమరుగైన ఇంతటి గొప్ప పుస్తకాన్ని మానుకోట సీనియర్ న్యాయవాదులు కొండబత్తుల యాదగిరి టీం, మహాత్మ జ్యోతి రావు పూలే అకాడమీ ఆధ్వర్యంలో ముద్రణ చేయించడం అభినందనీయం అని ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. బీసీల దళపతి ఉ.సాంబశివరావు 78వ జయంతి కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ఘనంగా నిర్వహించి, వారి చిత్రపటానికి ఘనంగా పూలమాలలతో బీసీ నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ అశోక్ మాట్లాడుతూ మన ఓటు మనకే, బీసీలు సగం బీసీలకు సగం వాటా రాజ్యాంగబద్ధంగా దక్కినప్పుడే వారి ఆత్మ శాంతిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పట్టబద్రుల, టీచర్ ఎమ్మెల్సీ, మరియు స్థానిక సంస్థలైన గ్రామపంచాయతీ, మున్సిపాలిటి, కార్పొరేషన్ ఎన్నికల్లో నిలబడ్డ బీసీ నాయకులకే ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా బీసీ మ్యానిఫెస్టో పుస్తకాన్ని ముద్రణ వేయించిన సీనియర్ న్యాయవాది కొండపత్తుల యాదగిరిని బీసీ నాయకులు ఘనంగా సన్మానించిన అనంతరం, అతిథులు బిసి మానిఫెస్టో పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ కుల, సంక్షేమ సంఘాల నాయకులు వరుసగా బీ.సీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శాంతన్ రామరాజు, పద్మశాలి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల వెంకన్న, సీనియర్ జర్నలిస్టు కన్నా అశోక్ బాబు, అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు సోమారపు వీరస్వామి, సీనియర్ తెలంగాణ ఉద్యమకారుడు- గుంజే హనుమంతు వడ్డెర సంఘం,కాముని సత్యనారాయణ ముదిరాజ్, గునిగంటి వెంకటేశ్వర్లు గౌడ్, కొండి సాయికిరణ్ పద్మశాలి, జక్క శాంతన్ మున్నూరు కాపు లతోపాటు కళాబృందం నాయకులు జిన్నా , మాలోత్ సీతారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన.. మన ఊరి మనవడు..

**-నాయిని సౌజన్యంతో..చామల ఔదార్యం**

**-శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వంటశాల,మూత్ర శాలల నిర్మాణానికి సహకారం..**

**-మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రొజెక్టర్లు,స్టేజి షెడ్డు నిర్మాణ హామీ**





**నర్సింహులపేట,ఫిబ్రవరి22 తరంగాలు**
ఎంత ఎత్తుకు ఎదిగినా..ఎంత ధనం ఉన్నా..దానం చేసే దాన గుణం ఉండాలి..నాకు నేనే.. పక్కోని బాధ మనకెందుకు అనుకునే ఈరోజుల్లో... పుట్టి పెరిగిన ఊరుకు ఏదైనా సాయం చేయాలనే సంకల్పంతో... మండల కేంద్రానికి చెందిన నాయిని లక్ష్మారెడ్డి సౌజన్యంతో కీర్తి శేషులు జమ్ముల శ్రీనివాస్ రెడ్డి మనవడు చామల సృజన,రాం రెడ్డి కుమారులు చామల వీరేశ్ రెడ్డి ఔదార్యం చూపారు.శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి వరాలు ప్రకటించారు.శనివారం స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు నందనా ఆచార్యులు,రాంబాబు ఆచార్యులు వారిని కండువాలతో సన్మానించి ఆశీర్వదించారు. అనంతరం వారు మాట్లాడుతూ సొంత గ్రామానికి ఏదైనా చేయాలనే ఉద్దేశంతో స్వామి వారికి నైవేద్యం రోజూ పైకి తీసుకువెళ్లడం కష్టంగా ఉందని అర్చకులు తెలపడంతో పైననే ఒక వంటశాల మరియు దేవాలయ ఆవరణలో భక్తులకు మూత్రశాలలు,స్నానపు గదుల నిర్మాణానికి సహకారం చేస్తున్నట్లు ప్రకటించారు.అలాగే మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలకు కూడా విద్యార్థులకు అవసరమయ్యే ప్రొజెక్టర్లు,స్టేజి షెడ్డు నిర్మాణానికి సహకరిస్తున్నట్లు తెలిపారు.ప్రతి పాదనలు సిద్ధం చేసి పంపండని ప్రధానోపాధ్యాయులు కొండ్రెడ్డి శ్రీనివాస్ రెడ్డిని కోరారు.ఈ కార్యక్రమంలో జమ్ముల నారాయణ రెడ్డి గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# డబ్బా పాలు తాగిన ఇద్దరు కవల పిల్లల మృతి





**-పాలు పట్టిన కొద్దిసేపటికే నిద్రలోనే ఇద్దరు 4 నెలల కవలల మృతి**
**కుటుంబంలో విషాదం**

**గణపురం, ఫిబ్రవరి 22 తరంగాలు:** డబ్బా పాలు సేవించి ఇద్దరు కవలలు మృతి చెందిన సంఘటన మండలంలోని గొల్లపల్లిలో చోటుచేసుకుంది పూర్తి వివరాల్లోకి వెళితే గొల్లపల్లి గ్రామానికి చెందిన మర్రి లాస్య అశోక్ దంపతుల 4 నెలల కవలలు ఒకరు బాబు ఒకరు పాప జన్మించారు. తల్లి లాస్య కు సరిపడా పాలు లేకపోవడంతో పుట్టినప్పటి నుండి డబ్బా పాలు కొనుగోలు చేసి చిన్నారులకు పట్టిస్తున్నారు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం గణపురం మండల కేంద్రంలోని మెడికల్ షాపులో ఓ కంపెనీకి చెందిన పాల పౌడర్ డబ్బా లాస్య కుటుంబ సభ్యులకు కొనుగోలు చేశారు. శనివారం ఉదయం 8 గంటలకు ఒకసారి,10 గంటలకు మరోసారి కవల పిల్లలకు పాలు పట్టించి పడుకోబెట్టారు. మధ్యాహ్నం సమయంలో ఇద్దరు చిన్నారుల్లో ఇలాంటి కదలిక కనిపించకపోవడంతో తల్లి లాస్య ఆందోళన చెంది వారిని అటు ఇటు కదిలించిన ఎలాంటి స్పందన స్పర్శ లేకపోవడంతో పాటు ముక్కు నుండి ఇద్దరు చిన్నారులకు పాలనురుగు కారుతూ కనిపించింది. దీంతో హుటాహుటినా స్థానిక ఆర్ఎంపీ వద్దకు చిన్నారులను తరలించారు పరిస్థితి విషమంగా ఉందని, ఆస్పత్రికి వెళ్లాలని సూచించగా.. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. పౌడర్ పాలు తాగడం వల్లే పిల్లలు మృతి చెందినట్లు తల్లిదండ్రులు, బంధువులు ఆరోపిస్తున్నారు. అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న బిడ్డలు కనుల ముందే విగతజీవులగా మారడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. చిన్నారుల మృతి విషయమై గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది గొల్లపల్లి చేరుకుని చిన్నారులకు పట్టించిన పాల డబ్బాను మిగిలి ఉన్న పాలను పరిశీలించి పోలీస్ స్టేషన్ కు తరలించారు. చిన్నారుల మూర్తితో గొల్లపల్లిలో విశాద చాయలు అలుముకున్నాయి. పోలీసుల దర్యాప్తులో చిన్నారుల మృతికి కారణాలు తెలిసే అవకాశం ఉంది.

# కోట గుళ్ళ శివ కళ్యాణ మహోత్సవానికి అధికారులకు ఆహ్వానం







**గణపురం ఫిబ్రవరి 22 తరంగాలు:** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఈనెల 26 నుండి 28 వరకు నిర్వహించనున్న శివ కళ్యాణ మహోత్సవానికి గణపురంలోని దేవాలయాలు మండల అధికారులకు ఆహ్వాన పత్రికలను శనివారం అందజేశారు.మండల కేంద్రంలోని గ్రామదేవతలు, పోచమ్మ తల్లి, శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయం, దక్షిణముఖ ఆంజనేయస్వామి సాయిబాబా దేవాలయాల్లో వేద పండితులు గోవర్ధన దుర్వాస ఆచార్యులు, వేణుగోపాలచార్యులకు స్థానిక ఎస్ఐ రేఖ అశోక్, ఎంపీడీవో ఎల్ భాస్కర్, గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు అల్లూరి అనూష, విద్యుత్ శాఖ ఏఈ వెంకటరమణ ల తో పాటు గణపురం పంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్ లకు కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కళ్యాణ, ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# విద్యార్థులతో వంటలు చేయించిన ఉపాధ్యాయుల సస్పెన్షన్



**నారాయణఖేడ్, ఫిబ్రవరి 22 తరంగాలు:** కంగ్టిలో గల ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల మరియు కళాశాల వసతి గృహంలో విద్యార్థులతో వంటలు చేయించిన ఉపాధ్యాయులను సస్పెన్షన్ చేస్తూ జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.కంగ్టి సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల కళాశాలలో విద్యార్థులతో వంటలు చేసిన వార్తలు వెలువబడడంతో వెంటనే కలెక్టర్ నారాయణఖేడ్ ఆర్.డి.ఓ. అశోక్ చక్రవర్తిని విచారణకు ఆదేశించారు.ఆర్డీవో గురువారం పాఠశాలను సందర్శించి విద్యార్థులతో, సిబ్బందితో మాట్లాడి విద్యార్థులు వంట చేసిన విషయం వాస్తవమేనని కలెక్టర్ కు నివేదిక అందజేయడంతో ఆర్డీవో నివేదిక ఆధారంగా పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ జి. మహేష్ ,టి.జి.టి. (మ్యాథ్స్) ఉపాధ్యాయులు కె.శివకుమార్ లను సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.నిబంధనల ప్రకారం సస్పెన్షన్ కు గురైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉండాలని ఉత్తర్వులో పేర్కొన్నారు.

# సంస్కృతి గ్లోబల్ ప్రీ స్కూల్ 6వ వార్షికోత్సవం గ్రాడ్యుయేషన్ డే

**-6వ వార్షికోత్సవం గ్రాడ్యుయేషన్ డే వేడుకలో, స్కూల్ కరస్పాండెంట్ చంద్రకాంత్ రెడ్డి ,ప్రిన్సిపల్ అర్చన రెడ్డి**





**మేడిపల్లి ఫిబ్రవరి 22 తరంగాలు:** ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే అనేది పిల్లల విద్యా ప్రమాణంలో ఒక కీలకమైన మైలురాయిని సూచిస్తుందని సంస్కృతి గ్లోబల్ ప్రీ స్కూల్ కరస్పాండెంట్ చంద్రకాంత్ రెడ్డి అన్నారు.శనివారం సంస్కృతి గ్లోబల్ ప్రీ స్కూల్ 6వ వార్షికోత్సవం సందర్భంగా పిల్లల గ్రాడ్యుయేషన్ డే ను యాజమాన్యం స్కూల్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులను,పిల్లలను ఉద్దేశించి చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రీస్కూల్ గ్రాడ్యుయేషన్ వేడుక అనేది ఒక వేడుక, ఇది పిల్లలు నేర్చుకొని బాధ్యతను స్వీకరించే సామర్థ్యాన్ని సూచిస్తుందని తెలిపారు.గత సంవత్సరంలో పిల్లలు ఏమి నేర్చుకున్నారో వ్యక్తపరిచే కార్యక్రమం అని చిన్ననాటి నుండే స్టేజిపై మాట్లాడే అలవాటును అలవర్చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ అర్చన రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ కవిత రెడ్డి,టీచర్లు లావణ్య, రజిని,విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ కమిషనర్ ఆయా ప్రాంతాలను,పార్కును పరిశీలించారు





**కూకట్ పల్లి ఫిబ్రవరి 22,తరంగాలు:** కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ శనివారం కెపిహెచ్బి కాలనీలో పర్యటించారు. మలేషియా టౌన్షిప్ పరిసర ప్రాంతాల్లో నెలకొన్న స్థానిక సమస్యలు పారిశుద్ధ నిర్వహణ, వెలగని వీధిదీపాలు టౌన్షిప్ పక్కనే ఉన్న పార్కులో సీనియర్ సిటిజన్స్ కు ప్రవేశ రుసుం వసూలు చేయడంపై కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ తో కలిసి జోనల్ కార్యాలయంలో చౌహాన్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యలు వెంటనే పరిష్కరించాల్సిందిగా వారు కోరారు. అంతకుముందే వీరు సమస్యలను బండి రమేష్ వద్ద పేర్కొనడంతో ఆయన కాలనీ వాసులతో కలిసి పార్కును టౌన్షిప్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు ఆయన జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు దీంతో చౌహాన్ శనివారం ఆయా ప్రాంతాలను, పార్కును పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు చేయనున్నట్లు ప్రకటించారు. పారిశుద్ధ్య పనులను వెంటనే ప్రారంభించారు దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు ఇన్చార్జి బండి రమేష్ కి జోనల్ కమిషనర్ చౌహాన్ కి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పాల్గొన్న ముఖ్య నాయకులు



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 22,తరంగాలు:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశం ముఖ్య నాయకుల సమావేశంలో రాష్ట్ర రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ,ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,మనకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్య నాయకులతో కలిసి వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొన్నారు.

# ఆటను స్పోర్టీవ్ గా తీసుకునిముందుకు వెళ్ళాలి

**-రాజీవ్ ట్రోఫీ 17 వ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన డి.వై.ఎస్.ఓ. టీ.సునీల్ రెడ్డి**

**ఖమ్మం జిల్లా బ్యూరో ఫిబ్రవరి 22(తరంగాలు) ఖమ్మం :**

నేటి యువత చదువులో రాణిస్తూనే క్రికెట్ క్రీడలో కూడా సముచిత ప్రాధాన్యతను పొందుతూ... అంతర్జాతీయ స్థాయి గుర్తింపు కోసం కృషి చేసినపుడే ప్రత్యేక గుర్తింపు వస్తుందని తద్వారా క్రీడలకు ప్రాధాన్యత పెడుతుందని ఖమ్మం జిల్లా యువజన క్రీడల అధికారి టీ. సునీల్ రెడ్డి అన్నారు.. శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో రాజీవ్ మెమోరియల్ టోర్ణమెంట్ 17 వ ట్రోఫీ పేరుతో కొనసాగుతున్న సీనియర్ క్రికెట్ క్రీడాకారుల మ్యాచ్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.. ప్రస్తుత గ్రామీణ క్రీడాకారులే రేపటి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చి దిద్దబడాలని ఆకాంక్షించారు..భవిష్యత్ లో మన దేశం తరపున కూడా ఆదే విధంగా యువత కృషి చేయాలని వారు అభిలాషించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ.. తాము చదువుకునే రోజుల్లో నుంచి నేటి వరకు తాము కూడా క్రీడా ప్రేమికులమేనని, యువత క్రికెట్, ఇతర జాతీయ స్తాయి క్రీడలలో చురుకుగా పాల్గొంటేనే అన్ని రంగాల్లోనూ రాణించవచ్చు అని వారు ఉద్ఘాటించారు. క్రీడాస్ఫూర్తితో ఆడుతూ..పలువురికి ఆదర్శంగా నిలువాలని కోరారు.తొలుత ముఖ్యఅతిథులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు మహమ్మద్ మతీన్, జర్నలిస్ట్ జానిపాషా, సీనియర్ క్రీడాకారిణి అంజలిలు, పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. గెలుపొందిన విజేతలకు



బాబురావు జ్ఞాపకార్థంగా రూలింగ్ ట్రోఫీని అందజేయ బడుతుందని మతీన్ పేర్కొన్నారు. తెలంగాణ జిల్లాల క్రికెట్ అసోసియేషన్ సౌజన్యంతో జరిగే టోర్నమెంట్ కు నిర్వాహకులు మహమ్మద్ మతీన్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈమేరకు నిర్వాహకులు మతీన్ ముఖ్య అతిథులకు, వాలీబాల్ కోచ్ అక్బర్ అలి,సురేష్ ఎవరంటే స్కేటింగ్ కోచ్ సురేష్, బాస్కెట్ బాల్ కోచ్ చందు, పాల్గొనగా,డాక్టర్ ప్రవీణ్ కుమార్,బిల్డర్ చావా రాము, వి.సీద్దు,సీనియర్ క్రీడాకారిణి అంజలిలు టోర్నమెంట్ కు సహకరించారని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో వి.సిద్దు, శోభన్, ఇబ్రహీం వెంకటేష్, సతీష్ ,నరసింహారావు, ఇబ్రహీం, వెంకటేష్,యువ అంపైర్లు తదితరులు పాల్గొన్నారు.క్రీడా పోటీల వివరాలు శనివారం జరిగిన సెమీఫైనల్ మ్యాచ్ లో తొలి సెమీఫైనల్ లో ఖమ్మం అర్బన్ వర్సెస్ కల్లూరు జట్ల తలపడగా..
కల్లూరు జట్టు పై ఖమ్మం అర్బన్ జట్టు 7 వికెట్ల నష్టానికి 125 పరుగులు చేసి విజయం సాధించి ఫైనల్ కు చేరుకుంది..
రెండవ సెమీఫైనల్ మ్యాచ్ నేలకొండపల్లి వర్సెస్ మణుగూరు జట్ల తలపడగ మణుగూరు జట్టు పై నేలకొండపల్లి జట్టు 116 పరుగులు చేసి 7 వికెట్ల తేడాతో విజయం సాధించి ఫైనల్ కు చేరుకుంది. మొదట మ్యాచ్ ఖమ్మం జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. బ్యాటర్లు రాజ్ కుమార్ (30), అనిల్(25),రామకృష్ణ(18) పరుగులు చేశారు.కల్లూరు బౌలర్లు నరసింహారావు 2,సాయిమాధవ్, అశోక్,అఖిల్, రమేష్ తలా ఒక వికెట్ తీసుకున్నారు.తరువాత బ్యాటింగ్ కు దిగిన తల్లాడ టీమ్ 16 ఓవర్లలో 82 పరుగులు చేసి ఓటమి పాలైనారు.బ్యాటర్ షానవాజ్ 30 పరుగులు చేశారు.ఖమ్మం అర్బన్ బౌలర్లు రామకృష్ణ 2,నవీన్ 2 ,అశ్రాఫ్ 2 వికెట్లు తీసుకున్నారు.నవీన్ బెస్ట్ బౌలర్ గా నిలిచారు.రెండవ మ్యాచ్ లో టాస్ గెలిచిన మణుగూరు జట్టు మొదట బ్యాటింగ్ ఎంచుకొని 16 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 114 పరుగులు చేసింది.బ్యాటర్లు సాగర్ 36,ఇమ్రాన్ 13 పరుగులు చేశారు.నేలకొండపల్లి బౌలర్లు వెంకటేష్ 2,శ్రీను ,తిలక్ కిషోర్,కిషోర్ తలా ఒక వికెట్ తీసుకున్నారు.తరువాత బ్యాటింగ్ చేసిన నేలకొండపల్లి జట్టు 12.1ఓవర్లలో 116 పరుగులు చేసి 7 వికెట్ల తేడాతో విజయం సాధించి ఫైనల్ కు చేరుకుంది.బ్యాటర్లు అశోక్ 58 ,చంద్రకాంత్ 41 పరుగులు చేశారు.మణుగూరు బౌలర్ ఇమ్రాన్ 3 వికెట్లు తీసుకున్నారు.ఖమ్మం అర్బన్,నేలకొండపల్లి జట్లు ఫైనల్ కు చేరుకున్నాయి.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**అందచేసిన కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రాంజీ నాయక్ చౌహన్**



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 22(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం పుట్టగూడెం తండాలో ఇటీవల కాలంలో భూక్యా భుకులు అనారోగ్య కారణంగా మరణించారు వారి కుటుంబాన్ని పరామర్శించి దేవుడు మనోధైర్యం కల్పించాలని కోరుకుంటూ వారి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించి వారికి ఆర్థిక సహాయంగా 50 కేజీల బియ్యం అందివ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ విఠల్ నాయక్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు మన్యానాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు నరసింహ నాయక్, మండల సీనియర్ నాయకులు సీతారాం నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ నాయక్, రాజేష్ నాయక్, ప్రవీణ్ నాయక్, రాజేందర్ నాయక్, నామ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చింతలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జడల యషీల్ గౌడ్



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 22(తరంగాలు):**
బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు జడల యశిల్ గౌడ్.అనంతరం వారు మాట్లాడుతూ వారు నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని కోరుకున్నారు.

# జెట్ట కొమురయ్య భూమిని దొంగ తనంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న భూమాండ్ల మల్లేష్ పై చర్యలు గైకొనాలీ

**-భూమాండ్ల మల్లేష్ పైఉన్న భూమి పట్టాని జెట్ట కొమురయ్యపైన తక్షణమే భూమి పట్టా మార్పిడి చేయాలి**

**-బీసి బలహీన వర్గాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం కురుమ**

**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 22(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో శనివారం రోజు బీసీ బలహీన వర్గాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం కురుమ పత్రికలకు ఒక్క ప్రకటన విడుదల చేయడం జరిగింది.ఈ సంధర్భంగా ఆయన పత్రికల వారితో మాట్లాడుతూ ఆత్మకూరు(ఎం) మండలం రాయిపల్లి గ్రామంలో బావను మోసం చేసిన బావమరిది రెండు ఎకరాల భూమి రిజిస్ట్రేషన్ చేయించుకున్న వైనంపై విస్మయం వ్యక్తం చేస్తూ బావ అయినా కొమురయ్య అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని అతని పేర ఉన్న రెండు ఎకరాల భూమిని కాజేశాడు భామ్మర్ది భూమాండ్ల మల్లేష్ అని ఈ విషయం ఆలస్యంగా వెలుగు చూసిందని రాయిపల్లి గ్రామానికి చెందిన జెట్ట కొమురయ్య (61) అనే వృద్ధుడు (అతనికి మతిస్థిమితం) సరిగా లేదు కొమురయ్యకు తండ్రి నుంచి రెండు ఎకరాల భూమి సంక్రమించిందని కాగా 2024 నవంబర్ నెల 17 తేదీన కొమురయ్య భార్య సావిత్రి, నవంబర్ 30వ తేదీన కొడుకు నరేష్ లు ఒకే మాసంలో 15 రోజుల తేడాతో ఆనారోగ్యంతో భార్య,



కొడుకు ఇద్దరు చనిపోయారు. కొమురయ్య అత్తయ్య ఊరు మూటకొండూర్ మండల కేంద్రం .అక్క, అల్లుడు చనిపోయారు కాబట్టి సంప్రదాయం ప్రకారం బావను నిద్రచేయించాలని బావమరిది భూమాండ్ల మల్లేష్ 2024 డిసెంబర్ 12 న కొమురయ్యను మోటకొండూర్ కు తీసుకెళ్లాడని తెలిపారు. కొమురయ్య వారం రోజులు అత్తగారింట్లో ఉన్నాడు. బావ అమాయకత్వాన్ని అలుసుగా తీసుకున్న బావమరిది మల్లేష్ మాయమాటలు చెప్పి ఎవరికీ అనుమానం రాకుండా డిసెంబర్ 19 న ఆత్మకూర్ (యం) తహసీల్దార్ కార్యాలయానికి నేరుగా తీసుకొచ్చి కొమురయ్య పేరు మీద ఉన్న రెండు ఎకరాల భూమి ని బావమరిది భూమాండ్ల మల్లేష్ పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. వెంటనే బావను తీసుకుని మళ్ళీ మూటకొండూర్ కు వెళ్లాడు. కొమురయ్య ంమూటకొండూర్ లోనే ఉన్నాడు అనుకుంటున్నారు బంధువులు. కొమురయ్య తల్లి జెట్ట మల్లమ్మ ఈ నెల 9 తేదీన మృతిచెందిన విషయం తెలియగానే కొమురయ్య రాయిపల్లి కి వచ్చి తల్లికి దహన సంస్కారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తన బావమరిది మల్లేష్ తనను మోసం చేసి దొంగతనంగా తన భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని బంధువులకు తెలిపాడు. కొమురయ్య తమ్ముడి పిల్లలకు ఆస్తి (భూమి) చెందుతుందని అక్కసుతో మల్లేష్ బావను మోసం చేసి భూమిని కాజేశాడని ఆరోపించారు. ఎదో కాగితం పై సంతకం పెట్టాలని తీసుకువెళ్లి దొంగతనంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న తన భూమిని తనకు ఇప్పించాలని డిమాండ్ చేశారు.తక్షణమే భూమాండ్ల మల్లేష్ పై చీటింగ్ కేసు నమోదు చేసి అతనిపై చేసిన పట్టాను రద్దు చేసి కొమురయ్య ను తన భూమి ని పట్టా చేసి న్యాయం చేయాలని అన్నారు. సాధారణ ప్రజలు భూమి రిజిస్ట్రేషన్ కోసం వెళ్తే ఎన్నో రకాల కోర్రిలు పెట్టె అధికారులు ఏకాపక్షంగా పట్టా ఎలా చేస్తారు అని ప్రశ్నించడం జరిగింది. దీనిపై ఉన్నత అధికారులు స్పందించి విచారణ నిర్వహించి కొమురయ్య కు న్యాయం చేయాలని అన్నారు.లేకుంటే కొమురయ్య పక్షాన పీడిత వర్గాల సంఘాల ను ఏకం చేసి నిరసన కార్యక్రమాలు చెపడుతామని అన్నారు.

## చింతలకు వెంకటేశ్వర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 22(తరంగాలు):**
బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా శాలువతో సత్కరించి కేక్ కట్ చేసి మెమంటో అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్. అనంతరం వారు మాట్లాడుతూ వారు నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని కోరుకున్నారు. వారితో పాటు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుండె చికిత్స చేయించుకున్న నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ

**-ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్**

**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 22(తరంగాలు) ఖమ్మం:**
కూసుమంచి మండలం,నేలపట్ల గ్రామానికి చెందిన తాటికొండ.రేణుకు అనే మహిళ హృదయ సంభంధిత సమస్యను తెలుసుకొని ఆమెకు సహాయంగా భూక్య సురేష్ నాయక్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆమెను పరామర్శించి 50కిలోల బియ్యం మరియు నిత్యవసర సరుకులు అందించారు.ఈ కార్యక్రమంలో తాటికొండ రేణుక మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ద్వారా ఆమె శస్త్ర చికిత్సకి అవసరమైన 2.5లక్షలు సిఎం రిలీఫ్ ఫండ్ గతంలో అందించినట్లు స్థానిక నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు హఫీజుద్దీన్,కొరివి వెంకటరత్నం టిపిసిసి అధికార ప్రతినిధి,మంకెన.వాసు,ఆత్మ కమిటీ డైరెక్టర్ మంచ్య నాయక్,ఎన్ పీ.చారి ఆత్మ కమిటీ డైరెక్టర్, చిలకబత్తిని.రామారావు,కళ్లెం శేషీ రెడ్డి,



బెల్లంకొండ కిరణ్ కుమార్.కొక్కిరేణి రమేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ...రేణుక త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు.

# బిజినెస్

## గ్రాన్యూల్స్ చేతికి స్విస్ సంస్థ

### రూ.192 కోట్లతో కొనుగోలు చేసిన హైదరాబాదీ కంపెనీ

రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఫార్మా దిగ్గజం గ్రాన్యూల్స్ ఇండియా దూకుడు పెంచింది. కాంట్రాక్స్ రీసర్చ్-డెవలప్‌మెంట్ అండ్ మానుఫ్యాక్చరింగ్(సీడీఎంవో) విభాగంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి స్విట్జర్లాండ్‌కు చెందిన సెన్న్ కెమికల్స్ ఏజీని కొనుగోలు చేసింది. ఒప్పందం విలువ స్విట్జర్లాండ్‌కు చెందిన కరెన్సీ సీహెచ్ఎఫ్ 20 మిలియన్లు. మన కరెన్సీలో రూ.192 కోట్లకు పైమాటే.అంతర్జాతీయ కస్టమర్లను ఆకట్టుకోవడానికి, సీడీఎంవో సేవలను మరింత విస్తరించాలనే ఉద్దేశంతో ఈ కొనుగోలు జరిపినట్లు కంపెనీ సీఎండీ కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ కొనుగోలు ఒప్పందం ఈ ఏడాది తొలి అర్ధభాగం నాటికి పూర్తికాగలదనే విశ్వాసాన్ని ఆయన వ్యక్తంచేశారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న థెరపెటిక్స్ సెగ్మెంట్‌తోపాటు సీడీఎంవో విభాగంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోనున్నట్లు ప్రకటించారు. చికిత్సా విధానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆవిష్కరణలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు.

# బ్రెజ్జా కారు అభిమానులకు షాక్..

### ధరను భారీగా పెంచేసిన కంపెనీ..!



బ్రెజ్జా కారులోని వివిధ రకాల వేరియంట్ల ధరను మారుతీ సుజుకి కంపెనీ పెంచింది. ఆ ప్రకారం ఎల్ఎక్స్ఐ ట్రిమ్ రూ.15 వేలు పెరిగింది. వీఎక్స్ఐ రూ.5.500, జెడ్ ఎక్స్ఐ రూ.11,500 పెరుగుదలను చూశాయి. అయితే టాప్ టైర్ జెడ్ఎక్స్ఐ ప్లస్ వేరియంట్ ధర మాత్రం పెరగలేదు. ప్రయాణికుల భద్రత, సౌకర్యార్థం బ్రెజ్జా కార్ల శ్రేణిలో భద్రత లక్షణాలను మెరుగుపర్చారు. దీని వల్ల ఆ కారు ధరలు పెరిగాయి. ముఖ్యంగా కారులో ఆరు ఎయిర్ బ్యాగులు ఏర్పాటు చేశారు. మూడు పాయింట్ల ఈఎల్ఆర్ వెనుక సెంటర్ సీటు బెల్టులు, ఎత్తును సర్దుబాటు చేయగల ఫ్రంట్ సీటు బెల్టులు, 60:40 స్ప్లిట్ వెనుక సీట్లు, కప్ హోల్డర్లతో కూడిన వెనుక సెంటర్ ఆర్మ్ రెస్టు, అడ్జస్టబుల్ బ్యాక్ హెడ్ రెస్టులను అమర్చారు.మారుతీ సుజుకి బ్రెజ్జాలో 1.5 లీటర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్ ఏర్పాటు చేశారు. దీని నుంచి 6 వేల ఆర్పీఎం వద్ద 102 బీహెచ్ పీ, 44 వేల ఆర్పీఎం వద్ద 136.8 ఎన్ఎం టార్కు విడుదల అవుతుంది. 5 స్పీడ్ మాన్యువల్, 6 స్పీడ్ టార్క్ కన్వర్టర్ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ ఎంపికలలో అందుబాటులో ఉంది. స్మార్ట్ హైబ్రిడ్ సిస్టమ్ బ్రేక్ ఎనర్జీ రీజెనరేషన్, యాక్సిలరేషన్ సమయంలో టార్క్ అసిస్ట్, ఐడిల్ స్టార్ట్ - స్టాప్ ఫంక్షన్ అదనపు ప్రత్యేకతలు. సీఎన్ జీ వెర్షన్ లో కూడా ఈ కారును అందుబాటులోకి తీసుకువచ్చారు. ఆ మోడ్ లో ఇంజిన్ నుంచి 86 బీహెచ్పీ, 121 ఎన్ ఎం టార్క్ ఉత్పత్తి అవుతుంది. ప్రత్యేకంగా మాన్యువల్ గేర్ బాక్స్ ను జత చేశారు. మారుతీ సుజుకి బ్రెజ్జా కారులో అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లేతో కూడిన టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్, మల్టీ ఫంక్షన్ స్టీరింగ్ వీల్, సన్ రూఫ్, వైర్ లెస్ చార్జర్, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, క్రూయిజ్ కంట్రోల్ తదితర ఫీచర్లు ఆకట్టుకుంటున్నాయి. ఎల్ఎక్స్ఐ, వీఎక్స్ఐ, జెడ్ఎక్స్ఐ, జెడ్ఎక్స్ఐ ప్లస్ అనే నాలుగు రకాల వేరియంట్లలో ఈ కారు అందుబాటులోకి వచ్చింది. దీనిలో 328 లీటర్ల బూట్ స్పేస్ చాలా అనుకూలంగా ఉంది. ప్రస్తుతం మార్కెట్ లో ఉన్న స్కోడా కైలాక్, హ్యుందాయ్ వెన్యూ, కియా సోనెట్, టాటా నెక్సాన్, నిస్సాన్ మాగ్నైట్, రినాల్ట్ కిగర్, మహీంద్రా ఎక్స్ యూవీ 3ఎక్స్ వో కార్లతో మారుతీ బ్రెజ్జా పోటీ పడనుంది

# అబ్బబ్బా.. చాలా రోజులుకు బంగారం ధర తగ్గిందండోయ్



బంగారం అంటేనే కొందరికి బలమైన సెంటిమెంట్. మరికొందరికి ఇన్వెస్ట్‌మెంట్ ఎలిమెంట్. భవిష్యత్తులో ఆర్థిక ఇబ్బందులు ఎదురైతే మన దగ్గర ఉన్న బంగారమే మన ఆస్తి. అందుకే.. సంపన్నులకే కాదు.. పేద, మధ్య తరగతి కుటుంబాల్లో సైతం బంగారం ఒక పెట్టుబడి వస్తువుగా మారింది. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కావడంతో బంగారానికి డిమాండ్ మరింత పెరిగింది. దీనికి తోడు అమెరికాలోకి అధ్యక్ష బాధ్యతలు తీసుకున్న ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు ప్రపంచ వాణిజ్యంపై ప్రభావం చూపి అది కాస్త బంగారం ధరలు పెరిగేలా చేస్తున్నాయి. అయితే నాలుగు రోజులుగా పైకి ఎగబాగిన ధర స్వల్పంగా తగ్గింది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల జ్యూయలరీ బంగారం రేటు 10 గ్రాములపై రూ.450 మేర తగ్గింది. దీంతో తులం రేటు రూ. 80 వేల 250 వద్దకు దిగివచ్చింది. అయితే, 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర తులానికి రూ.60 పెరిగి రూ.88 వేల 100 వద్దకు చేరింది. విజయవాడలో 24 క్యారెట్ల మేలిమి గోల్డ్ రేటు 10 గ్రాముల ధర రూ.88,065 గా ఉంది. 22 క్యారెట్ల ఆభరణాల బంగారం రేటు ధర రూ.80,240గా ఉంది.హైదరాబాద్ మార్కెట్లో వెండి స్వల్పంగా తగ్గింది. కేటీ వెండి రేటు రూ.100 తగ్గింది. దీంతో ప్రస్తుత ధర రూ. 1,07,900గా ఉంది. ఇవి శనివారం ఉదయం సమయంలో ఉన్న ధరలు. మధ్యాహ్నానికి రేట్లలో హెచ్చుతగ్గులు ఉండే అవకాశం ఉంది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, మారుతున్న అంతర్జాతీయ పరిణామాలు, సెంట్రల్ బ్యాంక్ గోల్డ్ రిజర్వు, వడ్డీ రేట్లలో హెచ్చుతగ్గులు.. ఇవన్నీ బంగారం ధరల్ని శాసించే అంశాలే. కాగా పది గ్రాముల 24 క్యారెట్ గోల్డ్ రేట్ లక్ష మార్క్‌ను త్వరలో టచ్ చేసే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

# నేడు పాకిస్తాన్‌తో భారత్ మ్యాచ్

-ఛాంపియన్స్ ట్రోఫీలో పాక్ దే పైచేయి
-దుబాయ్ వేదికల్లో టీమిండియాకు అద్భుత రికార్డు
-బంగ్లాపై గెలుపుతో ఊపులో భారత్



భారత్-పాకిస్తాన్ మ్యాచ్ నేడు దుబాయ్‌లో జరగనుంది. భారత్ బంగ్లాదేశ్‌పై గెలిచి మంచి ఊపులో ఉంది. పాక్‌పై భారత్ రికార్డు బలంగా ఉన్నా, ఛాంపియన్స్ ట్రోఫీలో పాక్ పైచేయి. . నిజానికి టోర్నమెంట్ కంటే కూడా పాకిస్తాన్‌తో జరిగే మ్యాచ్‌పైనే భారత్ క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. టోర్నీ అంతా ఒకెత్తు అయితే.. దాయది దేశం పాకిస్తాన్‌తో భారత్ తలపడనున్న మ్యాచ్ మరో ఎత్తు. దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో పాకిస్తాన్‌తో భారత్ తలపడనుంది. ఇక, ఇండియా-పాకిస్తాన్ మ్యాచ్ కోసం ఆన్‌లైన్‌లో టిక్కెట్లను సేల్‌కి పెడితే.. నిమిషాల్లో ఖతమయ్యాయి. బుకింగ్ వెయిటింగ్ టైమ్ గంటకు పైన ఉందంటేనే అర్థం చేసుకోవచ్చు, ఈ మ్యాచ్ కోసం అభిమానులు ఏ రేంజ్‌లో ఎదురుచూస్తున్నారని. ప్రస్తుతం రెండు టీమ్స్‌లో భారత్ బలంగా కనిపించినా.. ఛాంపియన్స్ ట్రోఫీలో మాత్రం పాకిస్థాన్ టీమ్‌దే పైచేయి ఉంది. ఈ టోర్నమెంట్‌లో రెండు జట్ల మధ్య జరిగిన ఐదు మ్యాచుల్లో పాక్ మూడు మ్యాచుల్లో గెలుపొందింది. ఇందులో 2017 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో భారత్‌పై పాక్ విజయం సాధించింది. మొత్తంగా భారత్-పాక్ మధ్య మొత్తం 134 మ్యాచులు జరిగాయి. వీటిలో భారత్ 56 మ్యాచులు గెలుపొందగా.. పాక్ 73 మ్యాచుల్లో విజయం సాధించింది. ఐదు మ్యాచుల్లో రిజల్ట్ తేలలేదు. ఐతే, ఛాంపియన్స్ ట్రోఫీ 2025 మొదటి మ్యాచ్‌లో పాక్ పేలవ ప్రదర్శన కనబర్చింది. న్యూజిలాండ్ నిర్దేశించిన 320 టార్గెట్‌ను పాక్ చేదించలేకపోయింది. కేవలం 260 పరుగులకే ఆలౌటైంది. దీంతో పాక్ పెర్ఫామెన్స్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో టీమిండియాకు మంచి రికార్డు ఉంది. ఇక్కడ ఆడిన 15 మ్యాచుల్లో పది మ్యాచులు భారత్ గెలుపొందింది. ఐతే.. వన్డేల్లో ఆరుసార్లు తలపడగా.. ఇందులో ఐదు మ్యాచుల్లో భారత్ విజయం సాధించింది. ఒకమ్యాచ్ టైగా ముగిసింది. అంటే దుబాయ్ వేదికగా జరిగిన వన్డేల్లో టీమిండియాకు అద్భుత రికార్డు ఉంది. మరోవైపు భారత్ తమ తొలి మ్యాచ్ బంగ్లాదేశ్‌తో ఆడింది. భారత్ బౌలర్ల ధాటికి బంగ్లా కేవలం 228 పరుగులకే ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్.. మరో నాలుగు ఓవర్లు మిగిలి ఉండగానే టార్గెట్‌ను ఫినిష్ చేసింది. దీంతో ఆడిన ఫస్ట్ మ్యాచ్ గెలిచి.. టోర్నీని మంచి పాజిటివ్ వైబ్‌తో ప్రారంభించింది టీమిండియా.బంగ్లాపై ఆడిన టీమ్‌తోనే పాక్‌పై కూడా బరిలోకి దిగే అవకాశం ఉంది. ఐతే, కుల్దీప్ యాదవ్‌కి బదులుగా వరుణ్ ఛక్రవర్తిని తీసుకుంటారనే అంచనాలు ఉన్నాయి. బంగ్లాపై మ్యాచ్‌లో కుల్దీప్ ఒక్క వికెట్ కూడా తీయలేదు. అంతేకాకుండా.. పరుగులు కూడా బాగానే ఇచ్చాడు. ఈ నేపథ్యంలో మంచి ఫామ్‌లో ఉన్న వరుణ్‌ను జట్టులోకి తీసుకుంటారని తెలుస్తోంది. రెండు వారాలపాటు సాగే ఈ ఛాంపియన్స్ ట్రోఫీ పాకిస్తాన్, %ఖూాజు%లో హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహిస్తారు. ఈ టోర్నీలో 8 జట్లు పాల్గొననున్నాయి. 19 రోజుల పాటు 15 మ్యాచ్‌లు ఆడతాయి. గ్రూప్ %ూ%లో బంగ్లాదేశ్, భారత్, పాకిస్తాన్, న్యూజిలాండ్ ఉన్నాయి. గ్రూప్ %దీ%లో ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా టీమ్స్ ఉన్నాయి.

# బెన్ డకెట్ కళ్లు చెదిరే సెంచరీ


-ఆస్ట్రేలియా ముందు 352 పరుగుల లక్ష్యం



ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతోన్న మ్యాచ్ లో ఇంగ్లాండ్ అదిరే దూకుడు ప్రదర్శన చేసింది. బెన్ డకెట్ (143 బంతుల్లో 17 ఫోర్లు, 3 సిక్స్ ల సాయంతో 165) సెంచరీ తోడవ్వడంతో ఆస్ట్రేలియా ముందు ఏకంగా 352 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. బెన్ డకెట్ తో పాటు జో రూట్ (78 బంతుల్లో 4 ఫోర్ల సాయంతో 68 పరుగులు) కూడా మంచిగా రాణించి అర్ధ శతకంతో మెరిశాడు. చివర్లో లియామ్ లివింగ్ స్టోన్(14), జోఫ్రా ఆర్చర్ (21) పర్వాలేదనిపించారు. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. ఆస్ట్రేలియా బౌలర్లలో బెన్ ద్వార్ షూయిస్ 3 వికెట్లు పడగొట్టగా.. అడం జంపా, మార్నస్ లబుషేన్ తలో రెండు వికెట్లు తీశారు. గ్లెన్ మ్యాక్స్ వెల్ ఓ వికెట్ దక్కించుకున్నాడు.

# స్పోర్ట్స్

## పాకిస్థాన్ గడ్డపై భారత జాతీయ గీతం!



ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో మరో రసవత్తర పోరుకు రంగం సిద్ధమైంది. ఈ టోర్నీలోని అగ్రశ్రేణి జట్లైన ఆస్ట్రేలియా-ఇంగ్లాండ్ హెూరాహెూరీగా తలపడుతున్నాయి. లాహెూర్ లోని గడాఫీ స్టేడియం వేదికగా ఈ పోరు సాగుతోంది. ఈ మ్యాచ్ లో ఎలాగైనా గెలిచి అడుగు ముందుకు వేయాలని ఇరు జట్లు పట్టుదలతో ఉన్నాయి. అయితే ఈ మ్యాచ్ టాస్ సమయంలో ఓ చిన్న తప్పిదం జరిగింది. సాధారణంగా మైదానంలో ఆడుతోన్న మ్యాచ్ ప్లేయర్లు.. ఆట ప్రారంభానికి ముందు తమ దేశ జాతీయ గీతాన్ని ఆలపించడం సంప్రదాయం. అదే సమయంలో ఆయా దేశాల జాతీయ గీతాన్ని బ్యాక్ గ్రౌండ్ లోనూ ప్లే చేస్తుంటారు. కానీ ఆసీస్ - ఇంగ్లాండ్ మ్యాచ్ లో అనుకోకుండా భారత జాతీయ గీతాన్ని ప్లే చేసేశారు. మొదట ఇంగ్లాండ్ జాతీయ గీతాన్ని ప్లే చేయగా.. అనంతరం ఇండియన్ నేషనల్ యాంథమ్ ను ప్లే చేశారు. కానీ ఆ వెంటనే సెకన్ల వ్యవధిలో మళ్లీ ఆస్ట్రేలియా నేషనల్ యాంథమ్ ను ప్లే చేశారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దీంతో నెటిజన్లు పాక్ గడ్డపై భారత జాతీయ గీతం అంటూ కామెంట్లు చేస్తున్నారు. కాగా,ఈ మ్యాచ్ లో భాగంగా ముందుగా టాస్ గెలిచిన ఆస్ట్రేలియా జట్టు బౌలింగ్ ఎంచుకుంది. దీంతో ఇంగ్లాండ్ బ్యాటింగ్ కు దిగింది. ప్రస్తుతానికి ఇంగ్లీష్ జట్టు 11 ఓవర్ల సమయానికి 2 వికెట్లు కోల్పోయి 81 పరుగులు చేసింది.

**ఆస్ట్రేలియా తుది జట్టు :**
మ్యాథ్యూ షార్ట్, ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్ (కెప్టెన్), మార్నస్ లబుషేన్, జోష్ ఇంగ్లిస్ (వికెట్ కీపర్), అలెక్స్ కేరీ, గ్లెన్ మాక్స్వెల్, బెన్ ద్వారిషూస్, నాథన్ ఎల్లిస్, ఆడమ్ జంపా, స్పెన్సర్ జాన్సన్

**ఇంగ్లాండ్ తుది జట్టు :**
ఫిలిప్ సాల్ట్, బెన్ డకెట్, జేమీ స్మిత్ (వికెట్ కీపర్), జో రూట్, హ్యారీ బ్రూక్, జోస్ బట్లర్ (కెప్టెన్), లియామ్ లివింగ్ స్టోన్, బ్రైడన్ కార్స్, జోఫ్రా ఆర్చర్, అదిల్ రషీద్, మార్క్ వుడ్











# ఓదెల-2లో నాగసాధుగా తమన్నా

మిల్కీ బ్యూటీ తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఓదెల 2 ఓదెల రైల్వే స్టేషన్ సినిమాకు సీక్వెల్‌గా ఈ సినిమా రాబోతుంది. సూపర్‌నాచురల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమాకు టాలీవుడ్ దర్శకుడు సంపత్ నంది కథను అందిస్తుండగా.. అశోక్ తేజ దర్శకత్వం వహిస్తున్నాడు. మధు క్రియేషన్స్ మరియు సంపత్ నంది టీమ్‌వర్క్స్ బ్యానర్‌లపై డి. మధు నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో తమన్నా ఒక నాగ సాధువు పాత్రలో కనిపించనుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ టీజర్ విడుదల చేశారు. ఈ టీజర్ చూస్తుంటే..ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో ఈ సినిమా టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. టీజర్ చూస్తుంటే.. ఓదెల గ్రామాన్ని దుష్ట శక్తుల నుంచి నాగ సాధువు అయిన తమన్నా ఎలా రక్షిస్తుంది అనే కథాంశంతో ఈ సినిమా రాబోతుంది. ఇక టీజర్ బ్యాక్‌గ్రౌండ్‌లో వినిపించే శివ భక్తి గీతం గుస్ బంప్స్ తెప్పించేలా ఉండగా.. తమన్నా యొక్క నాగ సాధువు లుక్, ఆమె తీవ్రమైన యాక్షన్ సన్నివేశాలు టీజర్‌లో హైలైట్‌గా నిలిచాయి.

# మెల్లగా స్పీడ్ పెంచుతున్న క్యూట్ ఆషిక..

## మెగాస్టర్ సినిమాతో అమ్మడి గేరు మారేనా..

ఆషికా రంగనాథ్.. కన్నడ ఇండస్ట్రీ నుంచి టాలీవుడ్ కు వచ్చిన భామలు ఆషికా రంగనాథ్ ఒకరు. కన్నడలో క్రేజీ బాయ్ అనే సినిమా ద్వారా కథానాయికగా పరిచయమైంది. ఆ తర్వాత తన మాతృభాషలోనే ఎన్నో ఆఫర్స్ అందుకుంటూ అతి తక్కువ సమయంలోనే తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది.తెలుగులో కళ్యాణ్ రామ్ సరసన డేవిల్ అనే చిత్రంలో నటించింది. కానీ ఈ మూవీ అంతగా మెప్పించలేదు. దీంతో ఆషికాకు సరైన గుర్తింపు రాలేదు. కానీ ఆ తర్వాత నాగార్జున జోడిగా నా సామిరంగా సినిమాతో సూపర్ హిట్ అందుకుంది.దీంతో తెలుగులో ఆషికాకు మంచి గుర్తింపు వచ్చింది. ఆ తర్వాత తమిళంలో యంగ్ హీరో అధర్వకు జంటగా పట్టత్తు అరసన్ చిత్రంలో నటించింది. అలాగే సిద్దార్థ్ జోడిగా మిస్ యూ సినిమాలో నటించింది. ఇలా ఈ చిన్నది తెలుగు తమిళ్ భాషల్లో అవకాశాలు అందుకుంటుంది. ‘రాంబో2’ మూవీతో తన తొలి హిట్‌ను ఖాతాలో వేసుకుంది. ‘మదగజ’, ‘అవతార పురుష’, ‘గరుడ’ లాంటి చిత్రాలతో అషికా రంగనాధ్ తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. అలాగే పలు స్టార్ హీరోల సినిమాల్లోనూ క్యామియో రోల్స్‌లో అలరించింది ఈ అందాల భామ.ఇక ఇప్పుడు మెగాస్టార్ చిరంజీవి మూవీ ‘విశ్వంభర’లో నటిస్తోంది. అటు కన్నడం, తమిళ భాషల్లోనూ సినిమాలు చేస్తూ బిజీగా ఉంది ఆషికా రంగనాథ్. ఇక సినిమాలతో పాటు ఈ చిన్నది సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా గ్లామరస్ ఫోటోలు.. షేర్ చేస్తూది



# అదమైన కుందనపు బొమ్మలా ప్రగ్యా..

డాకు మహారాజ్ మూవీతో సక్సెస్ అందుకున్న ముద్దుగుమ్మ ప్రగ్యా జైస్వాల్ గురించి ఎంత చెప్పినా తక్కువే. బిగ్ బాస్ సీజన్ 4 విన్నర్ అభిజిత్ నటించిన మిర్చిలాంటి కుర్రోడు సినిమాతో తెలుగు వెండితెరపై అడుగు పెట్టింది ఈ ముద్దుగుమ్మ. కానీ ఈ అమ్మడుకు అంత ఫేమ్ రాలేదు.కానీ తర్వాత మెగా హీరో వరుణ్ తేజ్ సరసన కంచె మూవీలో నటించి తన అందం, నటనతో కుర్రకారును ఫిదా చేసింది ఈ బ్యూటీ. ఈ మూవీతో ప్రగ్యా క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. దీంతో ఒక్కసారిగా ఈ అమ్మడుకు అవకాశాలు క్యూ కట్టాయి.కంచె మూవీ తర్వాత జయ జానకీ నాయక, ఓం నమో వెంకటేశాయ, గుంటూరోడు, ఆచారి అమెరికా యాత్ర వంటి చాలా సినిమాల్లో నటించింది. కానీ ఈ సినిమాలు అంతగా హిట్ అందుకోకపోవడంతో, ఈ బ్యూటీకి కూడా ఫేమ్ రాలేదు.ఇక సినిమా అవకాశాలు రావేమో అనుకునే సమయంలో అదృష్టం తలుపు తట్టింది. బాలయ్య అఖండ సినిమాతో మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఈ మూవీ కూడా బ్లాక్ బస్టర్ తర్వాత డాకు మహారాజ్ ఇలా వరస బ్లాక్ బస్టర్స్ తో మంచి జోష్ లో ఉంది.ఈ మధ్య ప్రగ్యా జైస్వాల్ తన వరస ఫొటో షూట్ తో యూత్ ను ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ గోల్డె కలర్ లెహంగాలో తన అందాలను ఆరబోస్తూ అచ్చం దేవకన్యలా కనిపించింది. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.






# ఓటిటికి ముందే టీవిల్లో సక్రాంతికి వస్తున్నాం మూవీ

విక్టరీ వెంకటేష్ ప్రధాన పాత్రలో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ సంక్రాంతికి వస్తున్నాం సినిమాఓటిటికి ముందే టీవీలో ప్రేక్షకులను అలరించనుంది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించగా.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటించారు. ఈ సంక్రాంతి పండుగకు ప్రేక్షకుల ముందుకు వచ్చిన బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అందుకుంది. అయితే ఈ సినిమా ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఓటీటీ లవర్స్‌కి షాక్ ఇస్తూ.. ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ సినిమాను ఓటీటీ కంటే ముందుగా టీవీలో టెలికాస్ట్ చేయబోతున్నట్లు ప్రకటించింది. మార్చి 1 సాయంత్రం 6 గంటలకు జీతెలుగులో ఈ సినిమా ప్రీమియర్ కాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. మరోవైపు ఈ చిత్రం ఓటీటీ తేదీ మరింత ఆలస్యం కాబోతున్నట్లు తెలుస్తుంది.

# తుది దశలో కింగ్‌డమ్

అగ్ర హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న తాజా చిత్రం ‘కింగ్‌డమ్’. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ నిర్మిస్తున్నది. మే 30న ప్రపంచవ్యాప్తంగా విడుదలకానుంది. ఇటీవల విడుదలైన టీజర్ సినిమాపై అంచనాలను పెంచింది. ‘ఇంత బీభత్సం ఎవరి కోసం..రణభూమిని చీల్చుకొని పుట్టే కొత్త రాజు కోసం..’ అనే సంభాషణలతో టీజర్ గూజ్‌బంప్స్ తెప్పించింది. పీరియాడిక్ కథాంశంతో తెరకెక్కిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నదితుది షెడ్యూల్ వైజాగ్‌లో మొదలైంది. మార్చి మొదటివారం వరకు జరిగే షెడ్యూల్‌తో సినిమా షూటింగ్ మొత్తం పూర్తవుతుందని తెలుస్తున్నది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: జోమోన్ టి జాన్, గిరీష్ గంగాధరన్, ఆర్ట్: అవినాష్ కొల్లా, సంగీతం: అనిరుధ్ రవిచందర్, నిర్మాతలు: సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య, రచన-దర్శకత్వం: గౌతమ్ తిన్ననూరి.



Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com